

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 217 పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 08 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## సంక్రాంతి వేళ ఇంటికి వెళ్లాలని అనుకుంటున్నారా..



తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాలకు వీటిని నడపనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ వెల్లడించింది.

ప్రభుత్వాలూ ఈ సమస్యను దృష్టిని ఉంచుకుని ప్రతి ఏటా ప్రత్యేక బస్సులను ఏర్పాటు

హైదరాబాద్: సంక్రాంతి పండగ వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు తీపి కబురు చెప్పింది. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న

## ఆ ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పించండి..



అమరావతి: విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో త్వరలోనే పర్యాటక పెట్టుబడిదారుల సదస్సునిర్వహించనున్నట్లు ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో మంత్రి దుర్గేశ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల విజయవాడ వివంత హోటల్‌లో నిర్వహించిన ఇన్వెస్టర్ల సమ్మిట్ చర్చకు వచ్చింది. దీంతో ఆ సమ్మిట్‌లో వచ్చిన ప్రతిపాదనలపై అధికారులతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు.

## ఆరుగురు పిల్లలు, భర్తను వదిలేసి బిచ్చగాడితో పారిపోయిన మహిళ!



యూపీలోని హర్దోయ్ జిల్లాలో ఘటన

భర్త ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ సెక్షన్ 87 కింద పోలీసుల కేసు నమోదు

పారిపోయిన జంట కోసం పోలీసుల గాలింపు

మహిళ ఆచూకీ లభ్యం.. బిచ్చగాడి కోసం వెతుకుతున్న పోలీసులు

## అప్పుడందరూ వెతుక్కుంటూ కుప్పం వస్తారు



- కుప్పంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- వివిధ నిర్మాణాలకు శంకుస్థాపన
- అనంతరం 'స్వర్ణ కుప్పం' సభకు హాజరు
- కుప్పం వచ్చే ప్రజల ఆయుష్షు పెరిగేలా చర్యలు తీసుకుంటామన్న చంద్రబాబు
- 2047 నాటికి కుప్పంను దేశంలోనే ఆదర్శ నియోజకవర్గం చేస్తామని వెల్లడి

అమరావతి : సొంత నియోజకవర్గం కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన నేడు రెండో రోజు కూడా కొనసాగింది. కుప్పంలో పలు నిర్మాణ పనులకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు.

# కుప్పంలో సీఎం బిజీబిజీ..


- ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు
- 4800 మందికి ఉపాధి దిశగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు
- 110.21 కోట్లతో కుప్పం నియోజకవర్గంలోని 451 డ్రైనేజీ వర్కులను,
- 50 వేల మంది రైతులకు ప్రయోజనం పొందేలా చర్యలు



వివరాలు 2లో..

చిత్తూరు, జనవరి 7: జిల్లాలోని కుప్పంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా స్వర్ణ కుప్పంలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం ఐపీ తంబిగాని పల్లి, తంబి గానిపల్లి గ్రామంలో 41.22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ ఫ్రూట్ విజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.105.10 కోట్ల వ్యయంతో ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. 4800 మందికి ఉపాధి దిశగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఫ్రూట్ పల్ప్ (మామిడి, టమోటా) తయారీ ద్వారా 50 వేల మంది

## ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం ఖాయం: కేజ్రీవాల్ ధీమా



- అభివృద్ధికి, అధికార దుర్వినియోగానికి జరుగుతున్న పోరు అని వ్యాఖ్య
- పార్టీ శ్రేణులు పూర్తి సామర్థ్యంతో సిద్ధం కావాలని పిలుపు
- ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన అభివృద్ధి పట్ల ఓటర్లు విశ్వాసంతో ఉన్నారన్న మాజీ సీఎం

ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపే చూస్తారని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ విజయం ఖాయమని మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు అభివృద్ధికి, అధికార దుర్వినియోగానికి మధ్య జరుగుతున్న పోరు అన్నారు. నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ... ఎన్నికల తేదీలు వచ్చాయని...

## ప్రణబ్ సమాధి స్థలానికి కేంద్రం ఆమోదం..

# మోదీకి షర్మిష్ట కృతజ్ఞతలు.



న్యూఢిల్లీ: దివంగత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ సమాధి ఏర్పాటుకు అవసరమైన స్థలం కేటాయింపునకు కేంద్రం మంగళవారంనాడు ఆమోదం తెలిపింది. ఇందుకోసం రాజ్‌ఘాట్ ఆవరణలోని 'రాష్ట్రీయ స్మృతి' కాంప్లెక్స్‌లో ఒక స్థలాన్ని కేటాయించింది. కేంద్రం తీసుకున్న నిర్ణయంపై మిగతా..2లో

ప్రణబ్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ గౌరవాన్ని చాటుకున్నారని ప్రశంసించారు.

మా మనసులను కదిలించింది" అని ఒక ట్వీట్‌లో షర్మిష్ట ముఖర్జీ సంతోషం వ్యక్తం

కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ప్రణబ్ ముఖర్జీ కుమార్తె షర్మిష్ట ముఖర్జీ సంతోషం వ్యక్తం

## ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్

- పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విడదల రజని
- ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని విమర్శ
- ఆరోగ్యశ్రీ సేవలను ఆసుపత్రులు ఆపేశాయి: విడదల రజని



అమరావతి :పేదల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజని విమర్శించారు. ఆరోగ్యశ్రీ పథకం పేదలకు సంజీవనిలాంటిదని చెప్పారు. ఆరోగ్యశ్రీని రాజశేఖరరెడ్డి తీసుకొచ్చారని... ఆ పథకాన్ని జగన్ మరింత బలోపేతం చేశారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ను ప్రస్తుత ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు రూ. 3 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని... బకాయిలను ప్రభుత్వం చెల్లించపోవడంతో

## హైకోర్టులో పేర్నినానికి స్వల్ప ఊరట



వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో కాస్త ఊరట

పేర్నినాని వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా

అమరావతి, జనవరి 7: ఏపీలో సంచలనం సృష్టించిన బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానికి హైకోర్టులో కాస్త ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి పేర్నినాని వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది.

# కేటీఆర్‌కు షాక్‌ల మీద షాక్‌లు..

మాజీ మంత్రి కేటీఆర్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగుతూనే ఉన్నాయి.

ఈనెల 16న విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ

ఎఫ్ఈవోకు కట్టబెట్టిన రూ.55 కోట్ల వ్యవహారంపై ఈడీ విచారణ

కార్ రేసుకు సంబంధించి వారం క్రితమే కేటీఆర్‌కు మొదటి సారి ఈడీ నోటీసులు జారీ



హైదరాబాద్, జనవరి 7: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఫార్ములా ఈ కారు రేసులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయగా.. తాజాగా ఈడీ నోటీసులతో కేటీఆర్‌కు ఉచ్చు బిగుస్తున్నట్లైంది. కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈనెల 16న విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఎఫ్ఈవోకు కట్టబెట్టిన రూ.55 కోట్ల వ్యవహారంపై ఈడీ విచారణ చేయనుంది. ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్లు ఇప్పటికే ఈడీ గుర్తించిన విషయం తెలిసిందే. ఈ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నించనుంది ఈడీ. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా చేసుకొని ఈసీఐఆర్‌ను ఈడీ నమోదు చేసింది. కాగా.. ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి వారం క్రితమే కేటీఆర్‌కు మొదటి సారి ఈడీ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. విచారణకు రావాల్సిందిగా ఈడీ నోటీసుల్లో పేర్కొంది. అయితే ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌పై మిగతా..2లో

## రేవంత్ రెడ్డి చేసే అబద్ధపు ప్రచారాలు నిలబడవు



2లో

- కేటీఆర్ తెలంగాణ కోసమే పని చేశారన్న జగదీశ్ రెడ్డి
- కేటీఆర్‌పై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించరని వ్యాఖ్య
- కేటీఆర్ తెలంగాణ, హైదరాబాద్ కోసమే పని చేశారన్న జగదీశ్ రెడ్డి

కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసే అబద్ధపు ప్రచారాలు నిలబడవని, తమ పార్టీ నేతపై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించరని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మిగతా..2లో

## ఏపీపై వరాల జల్లు..

# నేడు ప్రారంభించనున్న ప్రధాని మోదీ..

- ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం బహిరంగ సభ,
- సభా ఏర్పాటుకు సంబంధించి పనులు చకాచకా
- కొన్ని లక్షల కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన
- ఏకంగా రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన



వివరాలు 2లో..

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోదీ రేపు (బుధవారం) రానున్నారు. విశాఖ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం బహిరంగ సభ, రోడ్ షో ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించి అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసులు సైతం భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సభా ఏర్పాటుకు సంబంధించి పనులు చకాచకా సాగుతున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత, పలువురు ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు సభా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగల పూడి అనిత మాట్లాడుతూ.." మిగతా..2లో

# కుప్పంలో సీఎం బిజీబిజీ..

మొదటి పేజి తరువాయి

రైతులకు ప్రయోజనం పొందేలా చర్యలు చేపడుతున్నట్లు మదర్ డైరీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ జయ తీర్థ చారి.. సీఎంకు వివరించారు. అలాగే చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం ఐపీ తంబి గానిపల్లి, తంబి గానిపల్లి గ్రామం వద్ద 40 ఎకరాలలో ఏపీఐఐసీ ద్వారా శ్రీజ ప్రొడ్యూసర్ కంపెనీ (పాల పొడి తయారీ)కి భూమిని కేటాయించారు. దాదాపు రూ.233 కోట్లతో 4000 మందికి ఉపాధి కల్పించే విధంగా ఈ ప్రాజెక్టను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే లక్ష మంది మహిళా రైతుల భాగస్వామ్యంగా ఉన్నారని ముఖ్యమంత్రికి సీఈఓ తిమ్మప్ప, చైర్మన్ శ్రీదేవి వివరించారు. ఒకే రోజు 200 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల క్యాటిల్ ఫీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

**ఈ విషయాలు తెలుసుకోండి.. లేకపోతే ఆ తేదీల్లో శ్రీవారి దర్శనం దొరకనట్టే**

కుప్పం మున్సిపాలిటీలో అర్బన్ ప్రాజెక్టుల నిర్వహణ, అధికారుల అతిథి గృహాల నిర్మాణం కోసం సమీకృత కాంప్లెక్స్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యవయంతో కమాండ్ కంట్రోల్ రూమ్ (2 అంతస్తులు) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీకే పల్లి పార్కుల అభివృద్ధి, సుందరీకరణ, కుప్పం ఏరియా అభివృద్ధిలో రోడ్డు జంక్షన్లు, వీధి దీపాలను ప్రత్యేక గ్రాంట్లతో రూ.60.20 కోట్ల అంచనా వ్యయంతో కుప్పంలో ఏర్పాటు చేశారు. అలాగే రూ. 110.21 కోట్లతో కుప్పం నియోజకవర్గంలోని 451 డ్రైనేజీ వర్కులను, జీఎస్ హెచ్11- ఎస్‌డీపీ నిధుల ద్వారా చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేశారు.

# రేవంత్ రెడ్డి చేసే అబద్ధపు ప్రచారాలు నిలబడవు

మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కేటీఆర్ తెలంగాణ కోసమే పని చేశారన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా తయారుచేసేందుకు, బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు కృషి చేశారన్నారు. ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరాల్లో హైదరాబాద్‌ను ముందు నిలబెట్టేందుకు కేటీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. తమపై కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే బీఆర్ఎస్ మరింత బలపడుతుందన్నారు. కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మరని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. న్యాయస్థానం, చట్టాలపై తమకు నమ్మకం ఉందన్నారు. రేవంత్ రెడ్డి కుట్రలను ఛేదించుకొని కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ నేతలను బెదిరించాలని చూస్తే భయపడేది లేదన్నారు. తమ ప్రజా పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వెంటపడతామన్నారు.

# ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్

మొదటి పేజి తరువాయి

ఆరోగ్యశ్రీ సేవలను ఆసుపత్రులు ఆపేశాయని విడదల రజని అన్నారు. ఓటు వేసి గెలిపించినందుకు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వానిది కాదనే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.637 కోట్ల పాత ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని రజని డిమాండ్ చేశారు.

# ఆ ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పించండి..

ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలను పరిశీలించి త్వరగా వాటిని పట్టాలెక్కించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

ఏపీపై వరాల జల్లు.. రేపే అవి ప్రారంభించనున్న ప్రధాని మోదీ..

అలాగే పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధి పనుల ప్రగతిపైనా మంత్రి సమీక్షించారు. పనులకు సంబంధించిన పలు వివరాలను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. త్వరలోనే ఆయా పర్యాటక ప్రాంతాల్లో పర్యటిస్తానని, తానే స్వయంగా పర్యాటకాభివృద్ధి పనులు పర్యవేక్షిస్తానని మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు విశేష ప్రాచుర్యం కల్పించాలని మంత్రి ఆదేశించారు.

**ఫార్ములా ఈ కార్ రేస్.. ఏపీలో సోదాలు**

ఏపీలో ఉన్న అద్భుతమైన పర్యాటక ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తే పెద్దఎత్తున వాటిని సందర్శించే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. తద్వారా పర్యాటకశాఖకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. అలాగే ప్రజలకు కూడా మన చరిత్ర గురించే తెలిసే అవకాశం ఉంటుందని దుర్గేశ్ చెప్పుకొచ్చారు. అనంతరం మంత్రి దుర్గేశ్‌తో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురూ సినిమాటోగ్రఫీ శాఖపై విస్తృతంగా చర్చించారు.

# కేటీఆర్‌కు షాక్‌ల మీద షాక్‌లు..
# మరోసారి నోటీసులు

హైకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌కు సంబంధించి తీర్పు రిజర్వ్‌లో ఉన్నందున తీర్పు వచ్చేంత వరకు సమయం ఇవ్వాలని ఈడీని కేటీఆర్ కోరారు. అయితే ఫార్ములా ఈ కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రికి ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది.

**కర్రలతో కొట్టుకున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు**

మరోవైపు ఈ కేసులో ఏసీబీ కూడా కేటీఆర్‌కు రెండు సార్లు నోటీసులు ఇచ్చింది. ఈనెల 6న రావాలని కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వగా.. విచారణ కోసం ఏసీబీ కార్యాలయానికి వచ్చారు మాజీ మంత్రి. అయితే న్యాయవాదితో విచారణకు రావడంతో పోలీసులు లోపలికి అనుమతించలేదు. లాయర్ ఉంటేనే విచారణకు వస్తానని కేటీఆర్ కూడా పట్టుబట్టారు. చివరకు ఏసీబీకి లిఖితపూర్వకంగా లేఖ రాసిన కేటీఆర్.. విచారణకు హాజరుకాకుండాను వెనుతిరిగి వెళ్లిపోయారు. దీంతో కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు ఇచ్చింది. ఈనెల 9న విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో ఏసీబీ పేర్కొంది. ప్రస్తుతం క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ఈడీ, ఏసీబీ నోటీసులపై కేటీఆర్ స్పందన ఎలా ఉండబోతుంది.. విచారణకు హాజరు అవుతారా లేదా అనే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను కూడా ఎత్తివేసిన నేపథ్యంలో ఏక్షణమైనా కేటీఆర్ అరెస్ట్ ఖాయమనే ప్రచారం కూడా జరుగుతోంది.

# ప్రణబ్ సమాధి స్థలానికి కేంద్రం ఆమోదం..
# మోదీకి షర్మిష్ట కృతజ్ఞతలు.

ప్రణబ్ ముఖర్జీ కుమార్తె షర్మిష్ఠ ముఖర్జీ సంతోషం వ్యక్తం చేశారు. ప్రణబ్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ గౌరవాన్ని చాటుకున్నారని ప్రశంసించారు. బాబా (ప్రణబ్) స్మారకం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి గాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. స్వయంగా మేము కోరకపోయినా ఆయన స్మారకం ఏర్పాటు చేయాలనే ఆలోచన చేయడం ఆయన పట్ల ఉన్న గౌరవాన్ని చాటుతుంది. ఊహించని విధంగా తీసుకున్న ఈ నిర్ణయం మా మనసులను కదిలించింది" అని ఒక ట్వీట్‌లో షర్మిష్ట ముఖర్జీ సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ గౌరవాలను అడిగి తీసుకోరాదని, వాటంతటవే వరించి రావాలని బాబా (ప్రణబ్) చెప్పేవారని, బాబా జ్ఞాపకాలను గౌరవిస్తూ ముందుకు వచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని షర్మిష్ట చెప్పారు. తన ఆనందాన్ని మాటల్లో చెప్పలేనని అన్నారు. కాంగ్రెస్ వెటరన్ నేత ప్రణబ్ ముఖర్జీ కేంద్రంలో పలు మంత్రి పదవులు చేపట్టడం తో పాటు భారతదేశ 13వ రాష్ట్రపతిగా అత్యున్నత పదవిని చేపట్టారు. 84 ఏళ్ల వయస్సులో 2020 ఆగస్టు 31న ఆయన కన్నుమూశారు.

# ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం ఖాయం: కేజ్రీవాల్ ధీమా

పార్టీ శ్రేణులు పూర్తి సామర్థ్యంతో ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పదేళ్లలో ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన అభివృద్ధి పట్ల ఓటర్లు పూర్తి విశ్వాసంతో ఉన్నారని వ్యాఖ్యానించారు. అందుకే వారు తమ పార్టీ వైపే చూస్తారని భావిస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలే తమ బలమన్నారు. కార్యకర్తల బలం ముందు ప్రతిపక్ష వ్యవస్థలన్నీ విఫలమవుతాయన్నారు.

# కేటీఆర్ కేసులో హైకోర్టు ఆర్డర్ కాపీలో కీలక అంశాలు

హైదరాబాద్, జనవరి 07: ఫార్ములా ఈ వ్యవహారం కేసులో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టి వేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్... మంగళవారం తన ఆదేశాల్లో కీలక అంశాలను ప్రస్తావించారు. కేబినెట్ ఆమోదం, ఫైనాన్స్ క్లియరన్స్ లేకుండా నగదు ఫారెన్ కంపెనీకి వెళ్లడంపై విచారణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఇక హెచ్ఎండీఏ.. తన పరిధికి మించి నగదును బదిలీ చేసిందన్నారు. కేటీఆర్ ఆదేశాల మేరకు నగదు చెల్లింపులు జరిగాయని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ చెల్లింపుల వల్ల లబ్ది పొందింది ఎవరు అనే అంశంపై ఇన్వెస్టిగేషన్ జరగాల్సి ఉందని న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు. ఇక ఈ కేసులో ప్రైమాఫేసియా నిరుపణ అయిందన్నారు. దీంతో అంతిమ లబ్దిదారుడు ఎవరో బయటకు రావాల్సి ఉందని తన ఆదేశాల్లో జస్టిస్ లక్ష్మణ్ స్పష్టం చేశారు. మరోవైపు ఈ కేసులో కేటీఆర్ తరపు న్యాయవాది సిద్ధార్థ ధవే వాదిస్తూ.. ఈ వ్యవహారంలో అధికార దుర్వినియోగం జరగలేదన్నారు. ఆయన వాదనలను హైకోర్టు అంగీకరించలేదు. అలాగే దవే ప్రస్తావించిన అంశాలు ఈ కేసుకు వర్తించవంటూ హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. దర్యాప్తు సంస్థల అధికారాలను కోర్టులు అడ్డుకోలేవని పేర్కొంది. అయితే.. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయడానికి కొన్ని పరిమితులు ఉంటాయని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా ఈఎఫ్ఓకు నిధులు బదలాయింపు.. అగ్రిమెంట్‌కు ముందే నిధులు చెల్లింపు వల్ల ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరోపణలు గుప్పించింది. ఆ క్రమంలో ఈ వ్యవహారంపై విచారణ జరపాలని ఏసీబీని ప్రభుత్వం ఆదేశించింది.

మరికొద్ది రోజుల్లో బడ్జెట్ .. ఎలా ఉండబోతోంది?

ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్,

# సంక్రాంతి వేళ ఇంటికి వెళ్లాలని అనుకుంటున్నారా..

మొదటి పేజి తరువాయి

ఏపీ ప్రజలు.. సంక్రాంతి పండగ సందర్భంగా స్వగ్రామాలకు వచ్చేందుకు ఏకంగా 7,200 అదనపు బస్సులు ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాలకు వీటిని నడపనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ వెల్లడించింది. అలాగే 3,900 ప్రత్యేక బస్సులనూ నడపనున్నట్లు తెలిపింది.

**ఫార్ములా ఈ కార్ రేస్.. ఏపీలో సోదాలు**

ఈ సర్వీసులు జనవరి 8 నుంచి 13 వరకూ అందుబాటులో ఉంటాయని చెప్పింది. ప్రత్యేక బస్సులను హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ నుంచి నడపనున్నట్లు వెల్లడించింది. విజయవాడ నుంచి 300 బస్సులు, హైదరాబాద్ నుంచి 2,153, అలాగే బెంగళూరు నుంచి 375 బస్సులను ప్రయాణికుల కోసం నడపాలని నిర్ణయించింది. మరోవైపు ఈ బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయడం లేదంటూ తీపి కబురు చెప్పింది. రెండు వైపులా ప్రయాణాలకు సంబంధించి ఒకేసారి టికెట్లు బుక్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ సైతం కల్పిస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ తెలిపింది. మరోవైపు పండగ తర్వాత తిరిగి వెళ్లేందుకు ఈనెల 16 నుంచి 20 వరకూ 3,200 ప్రత్యేక బస్సులనూ నడపనున్నట్లు ప్రకటించింది.




హైకోర్టులో పేర్నినానికి స్వల్ప ఊరట

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు దేశవ్యాప్తంగా ఉన్న తెలుగువారు [illegible] బయలుదేరిపోతుంటారు. వివిధ పట్టణాలు, నగరాల నుంచి పెద్దఎత్తున ప్రజలు రావడంతో బస్సుల కొరత ఏర్పడుతుంది. అయితే రెండు రాష్ట్రాల ప్రభుత్వాలూ ఈ సమస్యను దృష్టిని ఉంచుకుని ప్రతి ఏటా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తుంటాయి. అయినా ప్రయాణికులు ఇబ్బందులు పడుతూనే ఉంటారు. ఎన్ని బస్సులు ఏర్పాటు చేసినా సీట్లు దొరకడం కష్టంగా మారుతుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఈసారి భారీగా బస్సులను ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం వివిధ ప్రాంతాలకు 6,432 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఈసారైనా ప్రయాణికుల కష్టాలు తీరుతాయని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

# హైకోర్టులో పేర్నినానికి స్వల్ప ఊరట

మొదటి పేజి తరువాయి

తదుపరి విచారణను ఈనెల (జనవరి) 20కి ధర్మాసనం వాయిదా వేసింది. అప్పటి వరకు తొందరపాటు చర్యలు వద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రేషన్ బియ్యం అమ్ముకున్న ఘటనలో ఏ6గా పేర్నినాని ఉండగా, ఏ1గా పేర్నినాని సతీమణి జయసుధ ఉన్నారు. గోడౌన్ మొత్తం కూడా జయసుధ పేరుమీద ఉండటంతో మొదటి నుంచి ఈ కేసులో జయసుధ ఉన్నారు. అయితే ఏ6గా పేర్నినాని చేర్చారు పోలీసులు. ఈ విషయం తెలిసిన వెంటనే పేర్నినాని హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. నిన్న ఈ కేసుపై విచారణ జరుగగా.. నేటికి వాయిదా వేసింది హైకోర్టు. ఈరోజు మరోసారి పేర్నినాని పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. జనవరి 20 (సోమవారం) వరకు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది. అలాగే ఈ కేసులో కీలకంగా ఉన్న ఏ2 మానస్ తేజ్ , ఏ4, ఏ5 లారీ డ్రైవర్, రైసు మిల్లు యజమానిని ఒక రోజు పోలీస్ కస్టడీ ఇస్తూ మచిలీపట్నం జిల్లా కోర్టు ఆదేశించింది.



ఈరోజు ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు వీరు ముగ్గురిని విచారించాలని కోర్టు ఆదేశించింది. దీంతో 2 మానస్ తేజ్, 4 మంగారావు, 5 ఆంజనేయులును పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈరోజు ఉదయం సబ్ జైలు నుంచి నిందితులను వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తయిన తర్వాత నిందితులను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు.

**ఫార్ములా ఈ కేసుపై కేటీఆర్ ఆసక్తికర ట్వీట్**

బందరు తాలూకా పోలీస్ స్టేషన్‌లో బియ్యం మాయం నిందితులను సీఐ ఏసుబాబు బృందం విచారిస్తోంది. వారి నుంచి కీలక సమాచారం రాబట్టే అవకాశం ఉంది. బియ్యం మాయం ఘటన వెనక ఎవరెవరు ఉన్నారు అని నిందితులను పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. పేర్నినాని ఆదేశాలతోనే చేశామని ఇప్పటి వరకు జరిగిన విచారణలో నిందితులు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో ఎంతమంది ఉన్నారు.. బియ్యం మొత్తాన్ని ఎక్కడకు తరలించారు అనే అంశాలపై పోలీసులు మరింత ఆరా తీస్తున్నారు. వారిచ్చే సమాచారం మేరకు పేర్నినానిపై అదనపు సెక్షన్లు నమోదు అయ్యే అవకాశాలు

# ఏపీపై వరాల జల్లు.. నేడు ప్రారంభించనున్న ప్రధాని మోదీ..

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించిన తర్వాత తొలిసారిగా విశాఖకు ప్రధాని మోదీ వస్తున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. భద్రతాపరంగా ఎటువంటి ఇబ్బందులూ రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కొన్ని లక్షల కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఇదంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని ఇస్తున్న బహుమతి. అందుకు ప్రతిఒక్కరూ మోదీకి అభినందలు తెలియజేయాలి. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను రాష్ట్ర ప్రజలందరూ ఆశీర్వదించాలి. రేపు నిర్వహించే కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని" కోరారు.

**ప్రధాని ప్రారంభించే ప్రాజెక్టులు ఇవే..**

విశాఖపట్నానికి బుధవారం వస్తున్న ప్రధాని మోదీ ఏకంగా రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారు. విశాఖపట్నం సమీపం పూడిమడక వద్ద జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ కింద మొదటి గ్రీన్ హైడ్రోజన్ హబ్?కు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. అత్యాధునిక ఎన్‌టీపీసీ గ్రీన్




ఎనర్జీ లిమిటెడ్ ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం దాదాపు రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. 2030 నాటికి శిలాజేతర ఇంధన సామర్థ్యం 500 గిగావాట్ల లక్ష్యాన్ని సాధించడానికి గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అలాగే ఏపీలో చేపడుతున్న రూ.19,500 కోట్ల విలువైన రైల్వే, రోడ్డు ప్రాజెక్టులకు సంబంధించి కొన్ని పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనుండగా.. మరికొన్నింటిని ప్రారంభిస్తారు. విశాఖ దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి సైతం ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. అలాగే మరికొన్ని ఇతర ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. మరోవైపు అనకాపల్లి జిల్లా నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్, తిరుపతి జిల్లాలో చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని కృష్ణపట్నం క్రిస్ సిటీకి ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద క్రిస్ సిటీని గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు రూ.10,500 కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నారు.

# అప్పుడందరూ వెతుక్కుంటూ కుప్పం వస్తారు

మొదటి పేజి తరువాయి

మదర్ డెయిరీ, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణాల భూమిపూజలో పాల్గొన్నారు. కడా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన 'స్వర్ణ కుప్పం' సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ... రానున్న 23 ఏళ్లలో కుప్పం భారతదేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంలా ఉండాలని అన్నారు. ఎవరన్నా చదువుకోవాలంటే బెంగళూరుకు వెళ్లడం కాదు, కుప్పానికి రావాలి... అలాంటి విద్యాసంస్థలను ఇక్కడికి తీసుకువస్తామని వివరించారు. ఇవన్నీ కాకుండా, అత్యంత నివాసయోగ్యమైన ప్రదేశంగా కుప్పంను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కుప్పాని వచ్చే ప్రజలకు ఆరోగ్యం పెరగాలి... సాధారణంగా బెంగళూరు కంటే కుప్పం వచ్చే వాళ్లకు 20-30 ఏళ్లు ఎక్కువగా ఆయుష్షు పెరిగే పరిస్థితి వస్తే... అప్పుడందరూ వెతుక్కుంటూ కుప్పానికి వస్తారు అని చంద్రబాబు



వ్యాఖ్యానించారు. అంత పరిశుభ్రమైన ప్రాంతంగా కుప్పంను తయారు చేస్తాం అని స్పష్టం చేశారు. అందుకు మీ అందరి సహకారం అవసరం అని అన్నారు. అంతేగాకుండా, కుప్పంను ఒక టూరిస్ట్ హబ్ గా మార్చుతామని, వీకెండ్ లో బెంగళూరు నుంచి ఇక్కడికి వచ్చేలా చేస్తామని చెప్పారు. ఇక, నిడమూరులో ఇళ్లపై సోలార్ కరెంటు ఉత్పత్తికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ప్రకృతి సేద్యం బాగా విస్తరించాల్సిన అవసరం ఉందని, ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు మంచి ధర వస్తుందని అన్నారు. మైక్రో కిరాణా దుకాణాల యజమానులకు లాభాలు రావాలని ఆకాంక్షిస్తున్నట్టు చంద్రబాబు తెలిపారు. టాటా సంస్థ సహకారంతో అందరికీ అధునాతన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

# ఆరుగురు పిల్లలు, భర్తను వదిలేసి
# బిచ్చగాడితో పారిపోయిన మహిళ!

మొదటి పేజి తరువాయి




ఉత్తరప్రదేశ్‌లో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. ఓ మహిళ తన ఆరుగురు పిల్లలు, భర్తను వదిలేసి ఓ బిచ్చగాడితో పారిపోయింది. దాంతో భర్త పోలీసులను ఆశ్రయించాడు. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 87 కింద కేసు నమోదు చేశారు. యూపీలోని హర్దోయ్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే.. రాజు (45) అనే వ్యక్తి తన భార్య రాజేశ్వరి (36), ఆరుగురు పిల్లలతో కలిసి హర్దోయ్‌లోని హర్పాల్‌పూర్ ప్రాంతంలో నివసిస్తున్నాడు. అదే ప్రాంతంలో నాన్హే పండిట్ (45) అనే బిచ్చగాడు భిక్షాటన చేసేవాడు. అయితే, అతడు తరచూ రాజేశ్వరితో మాట్లాడేవాడు. చివరికి వారు ఫోన్‌లో కూడా మాట్లాడుకునేవరకు వెళ్లారని రాజు చెప్పాడు. ఈ క్రమంలో జనవరి 3వ తేదీ మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో రాజేశ్వరి బట్టలు, కూరగాయలు కొనుక్కోవడానికి మార్కెట్‌కి వెళుతున్నానని తన కూతురు ఖుష్బూకు చెప్పి బయటకు వెళ్లింది. కానీ, ఆమె ఎంతకు తిరిగి రాకపోవడంతో రాజు చుట్టుపక్కల అంతా వెతికాడు. ఎక్కడా ఆమె ఆచూకీ దొరకలేదు. అదే సమయంలో తన గేదెను విక్రయించగా వచ్చిన డబ్బు కూడా ఇంట్లో కనిపించలేదు. దాంతో అనుమానం వచ్చి పోలీసులను ఆశ్రయించాడు. ఆమె ఇంట్లోని డబ్బు తీసుకుని నాన్హే పండిట్‌తో వెళ్లిపోయి ఉండొచ్చని రాజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాజు ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ సెక్షన్ 87 కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు బిచ్చగాడు నాన్హే పండిట్, రాజేశ్వరి కోసం వెతికారు. ఈ క్రమంలో రాజేశ్వరి ఆచూకీ పోలీసులకు దొరికింది. దాంతో ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేస్తున్నామని సీనియర్ పోలీసు అధికారి శిల్పా కుమారి తెలిపారు. అలాగే పరారీలో ఉన్న నాన్హే పండిట్ కోసం గాలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

కదిలించే వార్త తెలుగు దినపత్రిక

ˇబుధవారం - 08 - జనవరి - 2025

# ఆటలతోనే ఆరోగ్యం

## ఎంఎల్ఎ లిఎన్ఈ ఆర్ ఎం పి లిలికలిశెట్టి

## విద్యార్థులకు సూచనలు





రణస్థలం **(కదిలించే వార్త) జనవరి 07:** 77వ అంతర పాఠశాలల జోనల్ గ్రిగ్స్ పోటీలు ప్రారంభించిన ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే ఎన్ఈఆర్ రణస్థలం మండల కేంద్రంలో లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎచ్చెర్ల నియోజకవర్గం స్థాయి 77వ అంతర పాఠశాలల జోనల్ గ్రిగ్స్ పోటీలు ప్రారంభిస్తూ ముందుగా క్రీడాజ్యోతిని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వర రావు, (ఎన్ ఈ ఆర్) వెలిగించారు. ఈ సందర్భంగా ఎన్ ఈ ఆర్ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఎంపీ అప్పలనాయుడులి మాట్లాడుతూ క్రీడలు లో రానించే వ్యక్తి అన్ని రంగాలలో ముందుంటాడన్నారు, ఆటలు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా సమూహంలో కలిసిపోవడం, బలమైన స్నేహబంధాలు ఏర్పరచడం, నాయకత్వ లక్షణాలు వికసించడానికి దోహదపడతాయన్నారు. పాఠశాలలలో పాఠాలతో పాటు ఆటలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని నేను కోరుకుంటున్నానని, మన పిల్లలు శారీరకంగా బలంగా, మానసికంగా ఉత్సాహంగా ఉండాలి అంటే ఆటలు ఎంతో అవసరమన్నారు. మన సమాజ భవిష్యత్తు వారిపైనే ఆధారపడి ఉందన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నేతలు, జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్యా మండల విద్యాశాఖాధికారి ఎ. త్రినాథరావు,రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమణయ్య, ఉపాధ్యాయ సిబ్బంది నియోజకవర్గం స్థాయి క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పిడి లు, పి ఈ టి లు పాల్గొన్నారు.

# శ్రీతూర్పు వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో పరిసరాల పరిశుభ్రత.




పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 07:** పులివెందులలోని శ్రీ తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయంలో డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్ సహకారంతో శ్రీ రంగనాథ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఆలయం లోని ప్రాంగణంలో పిచ్చి మొక్కల తొలగింపు , మందు పిచికారి చేయడం జరిగింది. ఆలయ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది .ఈ ఆలయ సేవా కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ సీఈవో అల్లం రంగనాయకులు రాయల్, కన్వీనర్ మేడం దినేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, ఆలయ ప్రధాన అర్చకులు వీరేశ, శశాంక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు జేఎన్టీయూ హెల్పింగ్ హ్యాండ్స్ విద్యార్థులు దుస్తులు వితరణ.

## బ్రెయిలీ జీవితం - విద్యార్థులకు ఆదర్శం

## జేఎన్టీయూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విష్ణువర్ధన్




పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 07:** అంధులిపి ప్రదాత లూయి బ్రెయిలీ స్మారకోత్సవాలను పురస్కరించుకుని జేఎన్టీయూ హెల్పింగ్ హాండ్స్ విద్యార్థులు కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ సెమినార్ హాల్లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ , ఇతరఅధ్యాపకులతో కలిసి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. అనంతరం కళాశాల ఆంగ్ల అధ్యాపకులు ప్రొఫెసర్ సాంబయ్య ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్ విద్యార్థులు దివ్యాంగులకు దుస్తులను వితరణగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ మురళి, ఆంగ్లఅధ్యాపకులు ప్రొఫెసర్ సాంబయ్య తదితరులు మాట్లాడుతూ జేఎన్టీయూ హెల్పింగ్ హాండ్స్ విద్యార్థులు ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న పేదవిద్యార్థులకు విద్యాబోధన, మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ, వికలాంగులకు, వ్యాధిగ్రస్తులకు, నిరుపేద విద్యార్థులకు, అనాథలకు ఎన్నో సందర్భాలలో చేయూత నిచ్చారని, ఈఏడాది బ్రెయిలీ దినోత్సవ సందర్భంగా దివ్యాంగులకు సహాయసేవాకార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈసందర్భంగా అంధవిద్యార్థిని రోజా, బ్రెయిలీ మహాశయుని గూర్చి కీర్తిస్తూ ఆలపించిన గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డిరఘునాథరెడ్డి, జేఎన్టీయూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విష్ణువర్ధన్, కళాశాల ఆచార్యులు వేణుగోపాల్ రెడ్డి , మురళి, సాంబయ్య , కళాశాల సిబ్బంది రామమునిరెడ్డి , కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిలిం పోస్టర్ విడుదల చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సమితమ్మ



పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 07:** వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిలిం పోస్టర్ ను మంగళవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్చార్జ్ సవితమ్మ తో టిడిపిమాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకుడు సార్రెడ్డిగంగాధర్ రెడ్డిలు ఆమె చేతుల మీదుగాలాంచనంగా విజయవాడలోని ఆమె కార్యాలయంలో ప్రారంభ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రొద్యూసర్ సా రెడ్డి గంగాధర్ రెడ్డి, డైరెక్టర్ రఘు ఆధ్వర్యంలో చిత్రీకరించిన ఈ లఘు చిత్రం ప్రతి ఒక్కరూ అబ్బా టీవీ హరిప్రసాద్, యూట్యూబ్ ఛానల్లో చూడాలన్నారు. ఈ లఘు చిత్రంలో అనంతపురం అబ్బా టీవీ హరిప్రసాద్ కూడా నటించడం జరిగిందన్నారు. ఖాళీగా ఉన్న సమయాలలో మనసు ప్రశాంతత కోసం ఇలాగుచిత్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి, గంగాధర్ రెడ్డి లు మాట్లాడుతూ వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిల్మ్ ఈనెల 15వ తేదీన మంత్రి సవితమ్మ జన్మదిన సందర్భంగా ఆమె చేతుల మీదుగా ఈ లఘు చిత్రాన్ని లాంఛనంగా పెనుగొండ లో ఆమె నివాసంలో ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం వెంకటరామిరెడ్డి, గంగాధర్ రెడ్డిలు ఆమెకు పూల మొక్కను అందజేశారు.

# హరిజనవాడలో దుర్వాసనతో ఇబ్బందులు

## కాల్వలు లేక్న మురుగు కదలక దుర్వాసన



తొండూరు **(కదిలించే వార్త) జనవరి 07:** తొండూరు హరిజనవాడలో మురుగు కాల్వలు లేకపోవడంతో నీరు రహదారి పై పారుతుంద్ని దుర్వాసన రావడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నార్ను అధికారులు ప్రజా ప్రతినిధులు సమస్య పరిష్కారానికి చోరవ చూపి మురుగు కాల్వలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నార్ను ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్థానిక నాయకులు స్పందించి హరిజనవాడలో నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చెందడం జరుగుతుంది.

# జాతీయ సేవా పథకం" ప్రత్యేక శిబిరం




పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 07:** పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 04 జనవరి నుండి 10 జనవరి వరకు పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. నాల్గొవ రోజు మంగళవారం అనగా 07 జనవరి న గ్రామంలో "కిచెన్ గార్డెన్ కార్యక్రమం" నిర్వహించారు అనంతరం "చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ప్రదర్శన" నిర్వహించారు. నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ తయారు చేసారు . ఇందులో భాగంగా నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న నేలను చదును చేసి పాలకూర, గోంగూర, తోటకూర, బెండకాయ , చిక్కుడు, గోరు చిక్కుడు, కాకరకాయ, ముల్లంగి విత్తనాలను నాటారు. అనంతరం నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు అతి సులువుగా రాగి, జొన్నలు మొదలగు ఇతర చిరుధాన్యాలతో కేక్ లను తయారీ విధానాలు స్వయంగా తయారు చేసి చూపించారు. ఈ సందర్భంగా అధ్యాపకురాలు ఇంజనీర్ నజ్మా మాట్లాడుతూ ఇటువంటి చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల యొక్క ఆవశ్యకత, వాటి ఉపయోగాలు, పోషకాలు గ్రామస్థులకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా బయట దొరికే కేక్ లతో పోలిస్తే కళాశాల వారు మైదా లేకుండా చిరుధాన్యాలతో తయారు చేసిన కేక్ చాలా రుచిగా సులభమైన పద్ధతిలో ఉందని కొందరు గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాసెసింగ్ యంత్రాలు, సౌకర్యాలు చూడుటకు, శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనుటకు గ్రామస్థులను కళాశాలకు రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్ నివేదిత, అధ్యాపకులు ఇంజనీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి. సుబ్బారెడ్డి, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భార్య కూతుర్ ని అతి దారుణంగా నరికి చంపిన కసాయి భర్త, కసాయి తండ్రి



తొండూరు క్రైమ్**(కదిలించే వార్త) జనవరి 07:** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం తేలూరు తుమ్మలపల్లి లో మంగళవారం ఒక కుటుంబంలో భార్య కూతుర్ ని అతి దారుణంగా నరికి చంపిన కసాయి భర్త, కసాయి తండ్రి చంపిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాలకు వెళితే

## మతిస్థిమితం లేక భార్య, కుమార్తెను భర్త హత్య చేయడం జరిగిందని,




తొండూరు మండలం తుమ్మల పల్లెకు చెందిన శ్రీలక్ష్మి అంగన్వాడి కేంద్రంలో సహాయకురాలిగా పనిచేస్తుంది. కుమార్తె గంగోత్రి ఎనిమిదో తరగతి చదువుతుంది. భర్త గంగాధర్ కి మతిస్థిమిత లేదు, ఎప్పుడు మద్యం తాగుతూ ఉంటాడు. సోమవారం రాత్రి భార్య, కుమార్తె నిద్రిస్తున్న సమయంలో కొడవలితో వారిపై దాడి చేసి హత్య చేశాడు. మంగళవారం శ్రీలక్ష్మి విధిలోకి రాకపోవడంతో అంగన్వాడి కార్యకర్త చరవాణి ద్వారా ప్రయత్నించారు. సమయంలో భర్త గంగాధర్ రెడ్డి ఫోన్ ఎత్తి నా భార్యను చంపేశానంటూ సమాధానం ఇచ్చాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఘటన స్థలికి చేరుకొని విచారణ చేపట్టిన పులివెందుల రూరల్ సీఐ వెంకటరమణ. విచారణలో అసలు విషయాలు తెలియగానే హత్యకు గల కారణాలను పూర్తిస్థాయిలో వెల్లడిస్తామని, గంగాధరను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలియజేశారు.

# ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు 20000 ఆర్థిక సాయం




పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 07:** పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు బూచుపల్లి మధుసూదన్ రెడ్డి ( చిన్న రంగాపురం) తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా బూచుపల్లి మధుసూదన్ రెడ్డి కి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి రాయలసీమ యూత్ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి మరియు రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య తో పాటు క్రీడా రంగంలో కూడా రాణించాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు



ఉరవకొండ, **(కదిలించే వార్త) జనవరి 07:** ఉరవకొండ లో మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత సెంట్రల్ పాఠశాలలో విద్యార్థులు కు సాంస్కృతిక కార్యక్రమాలు, కోకో పోటీలు నిర్వహించారు. ఈపోటీలు నందు విజయం సాందించిన విద్యార్థులు కుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు,ఎస్ఎఫ్ఐ మండలకార్యదర్శి నందు,హరూన్ రషీద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి,పిఈటి మారుతీ ల చేతుల మీదుగా బహుమతులు ను అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకుని విద్యతోపాటు క్రీడా రంగంలో కూడా రాణించాలని పోరాటాల్లో భాగస్వా ములుగా అయ్యి దేశ నిర్మాతలుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ, వంశీ,రాజేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వేల్పుమడుగు,మాళాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



విడపనకల్, **(కదిలించే వార్త) జనవరి 07:** మండల పరిధిలోని వేల్పుమడుగు, మాళాపురం గ్రామాలలో మంగళవారం ఎడిఎ పద్మజ,గ్రామ సర్పంచ్ తిప్పయ్య ల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పప్పుశనగ పంట పొలాలను పరిశీలించిన అనంతరం రైతులు కు యాజమాన్య పద్ధతులు శనగ, కంది నిల్వ చేసుకొనే పద్ధతులను తెలిపారు.కంది కొనుగోలు చేసుకొనుటకు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ సంబంధిత ఆర్ఎస్ కెలలో చేసుకోవాలన్నారు. ఎరువుల యాజమాన్య మట్టి నమూనా పరీక్షల ఆధారంగా వాడి,నేల సారాం కాపాడుకొని పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవాలని రైతులు కు వ్యవసాయాధికారులు సూచించారు.ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు ఏఈఓ రాఘవేంద్ర, కుళ్ళాయి నాయక్ గ్రామ రైతులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాన్ ప్రకారమే రోడ్డు



చిలమత్తురు **(కదిలించే వార్త) జనవరి 07:** హిందూపురం నియోజక వర్గం శెట్టిపల్లి గ్రామ పంచాయతీ తిమ్మాడిపల్లి గ్రామము సమీపమున జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవేలో నుండి తిమ్మాడిపల్లి గ్రామము నుండి తిమ్మడిపల్లి గ్రామ పొలాలు దగ్గరకు పోవడానికి ముందు నుండి ప్లాను రోడ్డుకలదు.ఈరోడ్డు ద్వారానే మాపొలాలకు ఎరువు బండ్లు పోవుటకు దారి కలదు. ఈ రోడ్డు తిమ్మాడిపల్లి నుండి మార్గానికుంట్ల వరకు ప్లానులో కలదు.అయితే ఈ రోడ్డును గ్రీన్ ఫీల్డ్ హైవేవారు ప్లానులో వున్న విధముగా కాకుండా వేరేచోట వేస్తున్నందున తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలకు రాకపోకలకు చాలా ఇబ్బందిగా వున్నందున తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలు హైవేపనులు చేయనియకుండా అడ్డుపడడంతో ఈ విషయం తెలుసుకొన్న వెంటనే హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ గారి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పి.ఎ. శ్రీనివాసరావు మండల కన్వీనర్ రంగారెడ్డి,తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలను కలిసి అక్కడే వర్క్ చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే వారితో మాట్లాడి రోడ్డు పనులు ప్రస్తుతం నిలుపుదల చేసి ప్రజల అభ్యర్థన మేరకు ప్లాను రోడ్డు ప్రకారం రోడ్డు వేయుటకు ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్ళి ప్లాను రోడ్డు ప్రకారం రోడ్డు వేయిస్తామని హామీఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే పి.ఎ. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలుకు న్యాయం చేకూరేలా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి,మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే పి.ఎ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్లాను రోడ్డు ప్రకారం రోడ్డు వేయు విధముగా నాశాయ శక్తుల కృషి చేస్తానని తిమ్మాడిపల్లి గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అంతేకాక ఈ రోడ్డు విషయంలో మీకు ఏ సమస్యలు వచ్చిన యెడల నేను ఎమ్మెల్యే బాలకృష్ణ గారి దృష్టికి తీసుకెళ్ళి మీసమస్యలు పరిష్కరిస్తానని రంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ యునస్ బాబు, దేమతేపల్లి అంజినప్ప, కోడికొండ సర్పంచ్ బాలాజీ, కోడూరు మాజీ సర్పంచ్ సోము శేఖర్, మల్లిరెడ్డి, విజయ్ కుమార్, కుమార స్వామి రెడ్డి, నల్లరాళ్ళపల్లి గంగాధర్, మల్లిరెడ్డి, విజయ్ కుమార్, సెట్టిపల్లి వీఆర్వో రామాంజినేయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రేణుమాకులపల్లి లో పాఠశాలలో తరగతి గదులు, ఆటస్థలం,నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసిన ఎఐఎస్ఎ,పిఎస్ యు నాయకులు




ఉరవకొండ, **(కదిలించే వార్త) జనవరి 07:** మండల పరిధిలోని రేణుమాకులపల్లి గ్రామం లో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈరెవెన్యూసదస్సు కు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ హాజరైనారు. ప్రభుత్వ పాఠశాలలో1వ తరగతి నుండి 8 వతరగతి వరకు స్కూల్ నిర్వహిస్తున్నారని,తరగతి గదులు5 ఉండడం తో విద్యార్థులుకు తరగతి గదులు లేకపోవడంతో చెట్ల కింద పాఠాలు చెబుతున్నారని, ఆడుకోవడానికి ఆట స్థలం లేదని,విద్యార్థులుకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా స్పీడ్ బ్రేక్ లు ఏర్పాటు చేసి నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టి కి ఉరవకొండ నియోజకవర్గ ఎఐఎస్ఎ కన్వీనర్ భీమేష్,పి ఎస్ యు జిల్లా కార్యదర్శి భాస్కర్ , సాయికిరణ్ ,చరణ్, వంశీ, అశోక్,లు తీసుకెళ్లి సమస్యలు ను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

# తేజ ప్రసాద్ సేవలు వెలకట్టలేనిది.

## -మచ్చా రామలింగారెడ్డి

## రాష్ట్ర అధ్యక్షులు ఏ పి డబ్ల్యూ జె యూ,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్.



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 07:** సీనియర్ జర్నలిస్టు తేజ ప్రసాద్ 30 సంవత్సరాలుగా అనంతపురం జర్నలిస్టు చరిత్రలో ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి జర్నలిస్టులందరికీ ఆప్తుడిగా ఉన్నారని మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అన్నారు తేజ ప్రసాద్ తో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని ఎప్పుడు జిల్లా అభివృద్ధి కోసం తపించే వారని మంచి వార్తలు ఇస్తూ సమాజానికి ఉపయోగపడాలని భావించే వ్యక్తి అని మచ్చా రామలింగారెడ్డి అన్నారు సీనియర్ జర్నలిస్ట్ నందినేని దేవప్రసాద్ మృతదేహం వద్ద నివాలులర్పిస్తున్న మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ యూనియన్ ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆజాద్, భాస్కర్ రెడ్డి, మారుతి, జిల్లా కార్యదర్శి విజయరాజు, వీరశేఖర్ రెడ్డి జానీ, రఘు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అమర వీర జవానుల త్యాగాలను నిస్మరించటం తగదు

## మాజీ సైన్యక సంక్షేమ సంఘం అధ్యక్షులు కెవి రావు..




కడప **(కదిలించే వార్త) జనవరి 07:** కడప నగరంలో అభివృద్ధి సుందరీకరణ భాగంగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ ఫైటర్ల విగ్రహాలను తొలగిస్తూ మున్సిపల్ అధికారులు ఆ స్థలంలో వేరే చిహ్నాలను ఏర్పాటు చేయడం సరికాదని జిల్లా సైనిక అధికారికి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం నాయకులు వినతి పత్రం అందజేసినారు. మంగళవారం సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరం ఎర్రముక్క పల్లి కూడలిలో తొలగించిన వారు మెమోరియల్ స్థూపంను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు మన దేశం భవిత కోసం శత్రు దేశాలతో పోరాడి ప్రాణత్యాగం చేసి అసువులు బాసిన వీర జవహానులకు గౌరవార్థం వారు మెమోరియల్ స్తూపాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం సైనిక సంక్షేమ అధికారి ఎండి. రజాక్ ఖాన్ స్పందిస్తూ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్పొరేషన్ ల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి అమరవీరుల స్తూపానికి ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పుల్లయ్య నాయుడు, సభ్యులు కే ఓబులేసు, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు..

# కడప నగరంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

ఏ.ఐ. ఎఫ్.బి..




కడప **(కదిలించే వార్త) జనవరి 07:** కడప నగరంలోని ప్రధాన కూడలిలో స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ఒంటెద్దు ప్రదీప్ రెడ్డి, జాల జయవర్ధన్, అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి సుబ్బమ్మ లు డిమాండ్ చేశారు. మగళవారం స్థానిక ఓంశాంతి నగర్ లోని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడప నగరం సుందరికరణలో భాగంగా ప్రధాన కూడళ్ళలో వివిధ స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని అయితే స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ అనేక సందర్భాల్లో అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఎలాంటి చర్యలు తీసుకోలేదాన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అయినా స్పందించి నగరంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నగరంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహాం ఏర్పాటు చేయకపోతే కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిల భారత అగ్రగామి మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు అరుణ కుమారి, అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు..

# ఇంటి భోజనాన్ని మరిపించే విధంగా అన్న క్యాంటీన్ లో భోజనం

అన్న ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్..



కడప **(కదిలించే వార్త) జనవరి 07:** ఎన్టీఆర్ స్ఫూర్తితో ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లో మంగళవారం కడప నగరంలోని కార్పొరేషన్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్లో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి హమీద్, ఆసిఫ్, పవన్ భోజనం చేశారు, అనంతరం తిరుమలేష్ మాట్లాడుతూ ఉపాధి కోసం ఉదయాన్నే బయటపడి ఆకలేసిన వేళకు ఏ హొటల్లోనో భోజనం చేయాలంటే అప్పటి వరకు సంపాదించిన కొద్దిపాటి డబ్బుల్లో సగం ఖర్చుపెట్టాల్సిందే అటువంటిది 5 రూపాయలకే భోజనం దొరికితే ఆ శ్రమజీవి ఆనందానికి హద్దులు లేవన్నారు. సైకో పాలనలో అన్నా క్యాంటీన్ మూసివేయడం వల్ల ఎంతోమంది పస్తులు ఉండేవారు ఇప్పుడు వారు మూడు పూటలా కేవలం ఐదు రూపాయలతోనే నాణ్యమైన భోజనంతో కడుపు నింపుకోవడం సంతోషకరమన్నారు. అన్నా క్యాంటీన్ పేరుతో ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, స్థానిక ఎమ్మెల్యే మాధవి రెడ్డికి ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు..

# స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి.

-ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్.



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 07:** మధ్యాహ్న భోజనం, ఆశా, అంగన్వాడీ,స్కూల్ ఆయాలు వాచ్మెన్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ, జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ రోజు ఏఐటీయూసీ,జిల్లా సమితి ఆధ్వర్యంలో అనంతపురము కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ ఒ,కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ స్కీం వర్కర్లుగా ఉన్నటువంటి మధ్యాహ్న భోజనం,ఆశా, అంగన్వాడీ, స్కూల్ ఆయాలు వాచ్మెన్లు చాలీ చాలని వేతనాలతో కుటుంబ పోషణకు ఇబ్బందిగా మారిందన్నారు, ద్యోగ భద్రత లేక స్కీం కార్మికులను ఇష్టానుసారంగా తొలగించారన్నారు,మధ్యాహ్న భోజన కార్మికులకు 10 వేలు వేతనం ఇవ్వాలన్నారు,ధరలకు అనుగుణంగా 30 రుపాయలు ప్రతి విద్యార్థికి మెస్ చార్జీలు ఇవ్వాలన్నారు, బకాయి ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు,ఆశా కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలన్నారు,ఆశా కార్మికులకు ఏ ఎన్ ఎమ్,లుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు,ఆశాలకు వేతనాలతో కూడిన సాధారణ,మెటర్నిటీ సెలవులు ఇవ్వాలన్నారు,మినీ అంగన్వాడీ టీచర్లను మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా గుర్తించాలన్నారు,తెలంగాణ తరహాలో 18 వేలు వేతనం అమలుచేయాలన్నారు,స్కూల్ ఆయాలు వాచ్మెన్లకు 108 జిఓ ప్రకారం 11,500 రుపాయలు వేతనాలు ఇవ్వాలన్నారు,స్కీం వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి,అంతవరకూ 26 వేలు వేతనం ఇవ్వాలన్నారు, ఈ పి ఈ,ఇ ఎస్ ఐ,గ్రాట్యూటీ వెంటనే అమలు చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,నగర అధ్యక్షులు చిరంజీవి, మధ్యాహ్నాం భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భాష,జిల్లా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజన్న,నాయకులు మురళి, మునిస్వామి, ప్రభుత్వ స్కూల్స్ ఆయాలువాచ్మెన్ యూనియన్ నాయకులు బాషా,రాములమ్మ,దేవి తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీనియర్ జర్నలిస్ట్ దేవా ప్రసాద్ అనారోగ్యంతో మృతి

ప్రెస్ క్లబ్ లో దేవా ప్రసాద్ పార్థీవదేహానికి ఘనంగా నివాళులు

నివాళులర్పించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత. పరిటాల శ్రీరామ్




అనంతపురం**(కదిలించే వార్త) జనవరి 07:** మీడియా రంగానికి జెమినీ ప్రసాద్ చేసిన సేవలు వెలకట్టలేనివి ఆయన జీవితమంతా నిస్వార్థంగా బ్రతికారని జెమిని ప్రసాద్ పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల శ్రీరామ్.

# కదిరిలో దొంగ నోట్లు కలకలం



కదిరి రూరల్,**(కదిలించే వార్త) జనవరి 07:** శ్రీ సత్య సాయి జిల్లా, కదిరి మార్కెట్ యార్డ్ గొర్రెల సంతలో నాగేష్ అనే రైతు వద్ద గొర్రెలు కొనుగోలు చేసి32000 రూపాయలుదొంగ నోట్లు ఇచ్చి గొర్రెలు కొనుగోలు చేసి పరారైన గుర్తు తెలియని వ్యక్తి. గొర్రెలరైతు అలా కొంచెం దూరం వెళ్లగాతనకు వచ్చిన సొమ్మును చూడగా నకిలీ లోట్లని తెలుసుకొని తిరిగి మరల ఆ రైతు మార్కెట్ యాడ్ లోకి వెళ్లి చూడగా నకిలీ నోట్లు ఇచ్చిన దొంగ అక్కడి నుంచి ఉడయించాడు అని తెలుసుకొని నేను మోసుకుపోయినాననిఅని తెలుసుకొనిరైతు మార్కెట్ యాడ్ సిబ్బందికి తెలియజేయగా వెంటనే వారి స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. కదిరి సిఐ, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం

కనీస వేతన చట్టం అమలు చేయాలి

కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

ఉద్యోగ భద్రత కలిగించాలి

ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ డిమాండ్..



కడప **(కదిలించే వార్త) జనవరి 07:** స్కీం వర్కర్లైన ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మరియు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, స్కీం వర్కర్స్ యూనియన్ జాతీయ సమితుల పిలుపుమేరకు కడప నగరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో నిరసన తెలియజేసి మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోచంపేటలో జరిగిన కార్యక్రమం అనంతరం డాక్టర్ అనిత శ్రీ గారికి వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గుంటి. వేణుగోపాల్, నగర కార్యదర్శి బి శాంతమ్మ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వాటి అమలకు కృషి చేస్తున్న ఆశా , అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, 10 లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ ఉచితంగా ఇవ్వాలని, మెటర్నటీ సెలవులు ,సాధారణ సెలవులు ఇవ్వాలని సంవత్సరాల కొలది ఉద్యమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నాయని దుయ్యబట్టారు. ఎన్నికల సందర్భంగా కేంద్రం రాష్ట్రంలోని కూటమి నాయకులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణం ఆశా అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని అబద్ధపు వాగ్దానాలు చెప్పి ఓట్లు వేయించుకొని ఇచ్చిన వాగ్దానపు మాటలు మరిచారని అన్నారు. ఏఎన్ఎం జిఎన్ఎమ్ చేసిన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం గా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా రికార్డులను ప్రభుత్వమే సరఫరా చేస్తుందని అధికారులు చెప్పడమే గానీ సరఫరా చేసింది లేదని తక్షణం రికార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున స్కీం కార్మికులు ఆందోళన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పిచ్చినేని సుబ్బరాయుడు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఏ .ఎల్. నరసమ్మ , బి శాంతమ్మ , రాణి, ప్రియదర్శిని, జమాల్ బి, సుధామణి, పెద్ద ఎత్తున కడప నగరంలో ఉన్న వివిధ ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..

# పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

అఖిలపక్ష కమిటీ నాయకులు..




కడప **(కదిలించే వార్త) జనవరి 07:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గోదావరి పెన్నా నదులను అనుసంధానం చేయాలని సంకల్పించడం హాస్యస్పదంగా ఉందని, వెనుకబడిన ప్రాంతం రాయలసీమలో పెండింగ్ లో ఉన్న హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ, వెలుగొండ ప్రాజెక్టులను పూర్తి చెయ్యకుండా నదుల అనుసంధాన ప్రక్రియ చేపట్టాలని భావించడం అవివేకమని అఖిలపక్ష కమిటీ నాయకులు ఆరోపించారు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నదుల అనుసంధానం అంశంపై అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సిఆర్వి ప్రసాద్ అధ్యక్షతన మంగళవారం కడప నగరంలోని ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు నారాయణ, సత్తార్ , గుర్రప్పలు మాట్లాడుతూ మొదట పెండింగ్ లో ఉన్న 55 సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేసి 33 లక్షల ఆయకట్టుకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు గోదావరి కృష్ణ పెన్నా నదుల అనుసంధానం పేరుతో 80 వేల కోట్లతో ప్రభుత్వం పథకం రూపొందించి కేంద్ర ప్రభుత్వం ఆమోదుకో కొరకు నిధుల సహాయం కొరకు పంపుతున్నట్టు ప్రకటించడం జరిగిందని, ఈ పథకం ద్వారా 385 టీఎంసీలు నీటిని కృష్ణకు మళ్ళించి రాయలసీమ నెల్లూరు ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం చెబుతుందని, ఈ ప్రకటన అత్యంత హాస్యాస్పదంగా అనిపిస్తుందని వారు ఆరోపించారు, రాష్ట్రంలో 30 నుండి 40 సంవత్సరాలుగా ప్రారంభించిన 55 సాగునీటి ప్రాజెక్టులు పోలవరం కాకుండా అసంతృప్తిగా ఉన్నాయని వాటిని పూర్తి చేసి 33 లక్షల నూతన ఆయకట్టుకు నిరును అందించడంలో గతంలో ఉన్న తెలుగుదేశం వైసిపి ప్రభుత్వం విఫలం అయ్యాయని తెలిపారు, ముఖ్యంగా రాయలసీమలో హంద్రీనీవా గాలేరు నగరి తెలుగు గంగ వెలుగొండ ప్రాజెక్టులు ఎన్నో సంవత్సరాల నుంచి పూర్తికాక వెనుకబాటు తనానికి గురవుతూ వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే 27 లక్షల ఎకరాలకు సాగు నీరు మరియు కోటికి పైగా త్రాగునీరు అవకాశం లభిస్తుందని అటువంటి ప్రయత్నాలు చేయకుండా కేవలం స్వార్ధనాభ ప్రయోజనాల కోసం ప్రజాప్రతినిధులు వెంపలాడుతూ సీమను వెనుకబాటితనానికి గురి చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు అంజి, దేవర కృష్ణ సుబ్బరాయుడు శంకర్, జయవర్ధన్ ,రామయ్య ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఫిట్నెస్ లేని శ్రీ చైతన్య విద్యాసంస్థల బడి బస్సు

నిరసన తెలిపిన ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్..




కడప **(కదిలించే వార్త) జనవరి 07:** కడప జిల్లాలో ని పొద్దుటూరు పట్టణంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు చెందిన ఫిట్నెస్ లేని బస్సు అబ్దుల్ మునాప్ 26 సంవత్సరాలు అనే వ్యక్తి నీ ఢీకొట్టడం జరిగింది, అతనికి తీవ్రంగా గాయాలు కావడం జరిగింది, వెంటనే ఆ విద్యాసంస్థల బస్సులను సీజ్ చేసి శ్రీ చైతన్య విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని. రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్( ఆర్ ఎస్ యు) ఆధ్వర్యంలో మంగళవారం నాడు కడప నగరంలోని స్థానిక వై జంక్షన్ కూడలిలో విద్యాసంస్థలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గాయపడిన అబ్దుల్ మునాఫ్ కు మెరుగైన వైద్యం అందించి అన్ని రకాలగా ఆదుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టారని తెలిపారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ కడప జిల్లా లో శ్రీ చైతన్య విద్యా సంస్థలు బస్సులు ప్రభుత్వ విధానాల ప్రకారం కాకుండా విచ్చలవిడిగా నడుపుతున్నారు, ఆర్టీవో విధానాలు ఉల్లంగించే విధంగా నడుపుతున్నారు, శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యార్థి తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజుల దోపిడీ తప్ప యోగక్షేమాలు పట్టించుకోవడం లేదు. గతంలో కూడా చాలా ప్రమాదాలు గురై విద్యార్థులు ఇబ్బంది పాలయ్యారు. ఇప్పటికైన జిల్లాలో ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేసి విద్యార్థులకు జాగ్రత్తలు చూసేలా చర్యలు చేసుకోవాలని వారు అన్నారు. గతంలో కూడా ఉమ్మడి కడప జిల్లాలో అనేక సంఘటనలు శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో జరుగుతున్నాయి కానీ అక్కడ ఉన్నటువంటి యాజమాన్యం కప్పిపుచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు. శ్రీ చైతన్య హాస్టల్ క్యాంపస్ లో గతంలో ఒక పిల్లవాడు విద్యుత్ షాక్ తో చనిపోవడం జరిగింది. కడప నగరంలోని మరో హాస్టల్లో పిల్లవాడు తప్పిపోయి నెలలుగా వస్తా ఉన్నా కూడా ఇప్పటివరకు యాజమాన్యం పూర్తిస్థాయిలో స్పందించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఎదుట గొడవ చేశారు. అదేవిధంగా రాజంపేట బోయినపల్లిలో గతంలో పాఠశాల బస్సు రోడ్డు మార్గంలో వెళ్తున్న లారీనీ ఢీ కొట్టడం జరిగింది. ఈ విధంగా అనేక సంఘటనలకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు నిలయంగా మారిందన్నారు. స్థానికంగా ఉన్నటువంటి జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయం అని శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి స్థానికంగా జరుగుతున్నటువంటి అనేక సంఘటనలు పైన విచారణ జరపాలని ఆయన మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు కడప నగర అధ్యక్షుడు కొండేటి హరిబాబు. శ్యాంసుందర్. కిరణ్. సుకుమార్. ప్రతాప్.నవీన్. తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం.




తనకల్లు **(కదిలించే వార్త) జనవరి 07:** తనకల్లు మండలంలోని తనకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎం డి ఖాదర్ వలి ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్,కమిటీ మెంబర్లకు విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల అభివృద్ధి గురించి విద్యార్థుల చదువులు, క్రమశిక్షణ విషయంలో తల్లిదండ్రుల పాత్ర ఎలా ఉండాలి. పాఠశాలలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల పనితీరు ఏ విధంగా ఉండాలి అనే విషయాల పైన, పాఠశాల యాజమాన్య కమిటీ విధి విధానాలు గురించి ప్రధానోపాధ్యాయులు వివరించారు. అనంతరం ఈ సంవత్సరం ఇప్పటివరకు విద్యార్థులకు బోధించిన పాఠ్యాంశాలు ఏ స్థాయిలో ఎంతవరకు బోధించారనే విషయాలను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎలా చదువుతున్నారు, పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగేలా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం డొక్కా




సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు మధ్యాహ్న భోజనం నాణ్యతగా చేస్తున్నారా లేదా భోజనానికి నాణ్యత కలిగిన సరుకులను వాడుతున్నారా లేదా, తాజా కూరగాయలు వేస్తున్నారా లేదా, భోజనం తయారుచేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉంచుతున్నారా లేదా, వంట కూలీలు ప్రతిరోజు శుభ్రత పాటిస్తున్నారా, లేదా ఈ పాఠశాలలో పిల్లలకు సరైన మౌలిక సదుపాయాలన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. తర్వాత మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుతున్నారా లేదా మరుగుదొడ్లలో రన్నింగ్ వాటర్ ఉన్నాయా లేదా వంటి అంశాలను కూడా పరిశీలించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు ఈ విధంగా పాఠశాల అభివృద్ధికై విద్యార్థుల చదువు, క్రమశిక్షణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాఠశాలలో చేయవలసిన పనుల గురించి కమిటీ సభ్యులతో చర్చించారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ఏ ఏ సబ్జెక్టులలో విద్యార్థులు వెనకబడి ఉన్నారు చదువు పరంగా విద్యార్థులు మెరుగు పడటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖాదర్ వలి భాష, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మల్లికార్జున, సీనియర్ ఉపాధ్యాయులు పద్మనాభరెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, ముబారక్, సురేష్ బాబు, సూర్యనారాయణ రెడ్డి, యుగంధర్, పురుషోత్తం రెడ్డి, సతీష్ కుమారి, రత్నా బాయ్, మంజుల, సుజాత, భవాని, శంషాద్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, కమిటీ మెంబర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణాలకు అంచనాలు తయారు చేయండి

## నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 07: నగరంలో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కారానికి అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణాలకు అంచనాలు తయారు చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. నగరంలోని 43,46 వ డివిజన్ల పరిధిలో మంగళవారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 46వ డివిజన్లోని ఇమామ్ సాబ్ కాలువలో కూడిక తక్షణమే తీయించాలని ఆదేశించారు. కాలువలు లేకపోవడంతో పారిశుద్ధ్య సమస్య ఎక్కువగా ఉందని స్థానికులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన వెంటనే ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీలు ఏర్పాటుకు అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో డ్రైనేజీల మీద సిమెంటు పలకలు, స్లాబులు లేకపోవడంతో వెంటనే వాటిని ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. చిన్న చిన్న వీధుల్లో కూడా రోడ్లు మరమ్మతులు ఉంటే వెంటనే చేయాలన్నారు. మేయర్ వెంట కార్పొరేటర్లు ఇషాక్,రాజేశ్వరి,సైఫుల్లా బేగ్,అబుసాలేహా,ఈఈ రాధా కృష్ణ,డిఈ నరసింహులు,ఏఈ రాజశేఖర్ రెడ్డి,వైసీపీ నాయకులు నాయకులు దాదా ఖలేందర్,కాకర్ల శీనా తోపాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు కేసుల పరిష్కారంలో జవాబుదారీతనం ఉండాలి

### రూల్ పొజిషన్ ప్రకారం కోర్టు కేసులను పరిష్కారం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 07:కోర్టు కేసుల పరిష్కారంలో ఆయా శాఖల అధికారులకు జవాబుదారీతనం ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో కోర్టు కేసులపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసులకు సంబంధించి ఆయా శాఖల పరిధిలో నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, కోర్టు కేసుల పరిష్కారంలో ఆయా శాఖల పరిధిలో ఏర్పాటు చేసిన టీమ్ లు ఎంత ముఖ్యమన్నారు. పరిపూర్ణంగా కోర్టు కేసులను పరిష్కారం చేయాలన్నారు. ప్రజలకు ఎక్కడ న్యాయం జరగకపోతే కోర్టుకు వెళ్లడం జరుగుతుందని, అలా జరగరాదని, అధికారుల వద్ద కేసులు పరిష్కారం అవుతాయనే నమ్మకం కలగాలన్నారు. కోర్టు కేసులను చక్కగా డీల్ చేస్తే కార్యాలయంపై నమ్మకం కలుగుతుందని, కేసుల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ రూల్ పొజిషన్ ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. న్యాయం చేయడానికి సమయం లేదని, న్యాయం కలగడం వల్ల వచ్చే సుఖం, నెమ్మది చాలా బాగుంటుందన్నారు. కోర్టు కేసులలో ఎవరెవరు కంటెంప్ట్ లో ఉంటారో వారికి వివరాలు తెలపాలన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రతిరోజు రూల్ పొజిషన్ చదవాలని, ప్రతిరోజు గంటసేపు కోర్టు కేసులపై సమయం కేటాయిస్తే, క్రమశిక్షణ చూపిస్తేనే ఆ శాఖలు బాగవతాయన్నారు. ప్రతి కోర్టు కేసుకు ఒక ఈ ఫైల్ జనరేట్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సమాచారం ఉండాలని, ఆయా శాఖల అధికారులు చాలా సీరియస్ గా కోర్టు కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ.మాలోల, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ వసంతలత, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఆయా శాఖల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పారదర్శకంగా పరిష్కరించాలి

## జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 07: రెవెన్యూ సదస్సులలో సమస్యలను పారదర్శకంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం గుత్తి మండలం ధర్మాపురం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రైతులందరూ పరస్పర సహకారంతో గ్రామంలోని సమస్యలను పరిష్కరించుకోవాలని, తద్వారా సమస్యల పరిష్కారం త్వరగా లభిస్తోందని, అలాగే ఆ గ్రామము ఆదర్శ గ్రామంగా మారేందుకు ఉపయోగపడాలని తెలియజేశారు. రీ సర్వే వలన ఏర్పడిన సమస్యల పరిష్కారములు తొందరగా పరిష్కరిస్తామని రైతులకు తెలిపారు. ముఖ్యంగా జాయింట్ ఎల్ పి ఎం ల సమస్యలకు మరియు విస్తీర్ణంలో వచ్చిన తేడాలను సమగ్రంగా విచారణ జరిపి తగిన విధమైన పరిష్కారంను చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఏపీ హెచ్ ఏ ఎం ఎస్ ఏ రాష్ట్ర నాయకత్వంలోకి కోకిల చాముండేశ్వరి ఎన్నిక.



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 07: స్థానిక నగరంలో ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ ఏపీ హెచ్ ఏ ఎం ఎస్ ఏ ప్రభుత్వంతో గుర్తింపు పొందిన సంస్థ నందు అనంతపురం జిల్లాలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న కోకిల చాముండేశ్వరి ని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా"జాయింట్ జనరల్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా కోకిల చాముండేశ్వరి మాట్లాడుతూ 2016 సంవత్సరములలో జిల్లా సెక్రటరీగా మరియు 2018లో జిల్లా ప్రెసిడెంట్ గా పనిచేశారు. ఇప్పుడు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అరవ పాల్, తన మీద నమ్మకం ఉంచి రాష్ట్ర నాయకత్వాన్ని కల్పించినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ కోసం తన వంతు కృషి చేస్తానని ఏపీ హంస సిటీ, జిల్లా లీడర్లకు రాష్ట్ర నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

# బాల్య వివాహం జరగకుండా చూడాలి...




కనేకల్ (కదిలించే వార్త) జనవరి 07: బాలిక చదువు ధ్యేయం గా మండలం స్థాయి శిక్షణ సీడీపీఓ అద్వర్యం లో శిక్షణ కార్యక్రమం,క్షేత్ర స్థాయిలో బాల్య వివాహం జరగకుండా చూడటం, బాలిక విద్య ను ప్రోత్సాహించడం, బడికి వెళ్ళని పిల్లలను గుర్తించి వారిని గ్రూప్ చేసి నెలలో 2 సార్లు వీరికి , వీరి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి బాల్య వివాహం జరగకుండా చూడాలి. యుక్త వయసు లో హార్మోన్ వల్ల వారి ఆలోచనలో వచ్చే మార్పులు, శారీరక మార్పులు, చదువు మరియు వారి లక్ష్యం వైపుగా వారిని నడిపించే విధం గా వచ్చిన టీంతో అందరూ పనిచేయాలి, వీటిపై సచివాలయం మహిళా సంరక్షక కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్ , నోడల్ టీచర్స్ మరియు ఏఎన్ఎంఎస్ అంగన్వాడీ కార్యకర్తలు అందరికీ శిక్షణ ఇవ్వడమైనది.కార్యక్రమానికి ముఖ్య అతిథి తహసీల్దార్ ఫణి కుమార్ మాట్లాడుతూ ఎక్కడైనా చైల్డ్ మ్యారేజ్ సమాచారం వుంటే తమకు తెలియచేయాలి అని అన్నారు, మండలం లో ఎక్కడ కూడా చైల్డ్ మ్యారేజ్ జరగకుండా ప్రతీ ఒక్కరు తమ బాధ్యతగా వ్యవహారించాలి అని తెలిపారు. ఎంపీడీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్య వివాహం సమాజ అభివృద్ధికి ఆటంకం కనుక 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకి పెళ్లిళ్లు చేసే సంస్కృతిని రూపుమాపే దిశగా అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ బాలిక విద్య కోసం ప్రభుత్వం చాలా కృషి చేస్తుందని ప్రతి స్కూల్లో బాలికల ఉత్తీర్ణత శాతం పెరిగే విధంగా ప్రతి టీచర్ కూడా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు కూడా పనిచేయాలని స్కూల్లో తప్పనిసరిగా పిల్లలకి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మీద అవగాహనా కల్పించాలని తెలియజేశారు. ఏటీఎం మాట్లాడుతూ బాల్య వివాహం గురించి డ్వాక్రా గ్రూపులోని ప్రతి ఒక్కరికి అవగాహన తెలియజేస్తున్నాము కనుక టీంలో ఉన్న వాళ్ళందరూ తప్పనిసరిగా గ్రూపు సభ్యులతో కలిసి మీటింగ్ కండక్ట్ చేసి ఆడపిల్లల చదువు కోసం కృషి చేయాల్సిందిగా తెలిపారు. ఏఎస్ఐ శంకర్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం గురించి తెలిపారు. మెడికల్ ఆఫీసర్ టీనేజ్ ప్రెగ్నెన్సీ ప్రమాదాలు మరియు మాతృ మరణాలు శిశు మరణాలు వీటన్నిటికీ కూడా కారణం బాల్య వివాహం కనుక దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం చాలా ఉందని తెలిపారు కార్యక్రమంలో ఎంఈఓ1 లక్ష్మణ 2 ఎంఈఓ భవాని శంకర్ మహిళా పోలీసులు డాక్టర్స్ విజయ్ కుమార్ నాయక్ డాక్టర్ శిరీష సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న అంగన్వాడీ కార్యకర్తలు టీచర్స్ ఏఎన్ఎం వెల్ఫేర్ అసిస్టెంట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# దేవుడా మాకు మా బిడ్డలకు దిక్కెవరు తండ్రి?

### కుటుంబ సభ్యుల రోదనలతో ఆసుపత్రిలో విషాదఛాయలు

### కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తోటి స్నేహిత బృందం

### ఆదుకోవాలని దాతలకు మృతుని తల్లితండ్రులు పిల్లలు వేడుకోలు





తనకల్లు (కదిలించే వార్త) జనవరి 07: తనకల్లు మండలం పరిధిలోనిరాచు వారిపల్లి కి చెందిన బోయ వెంకటేష్(43)కొద్దిరోజుల నుండి కడుపునొప్పితో బాధపడుతూ మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నట్లు గుర్తించిన స్థానిక ప్రజలు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించినట్లు సమాచారం. ఎస్సై గోపి వివరాల మేరకు::- గత కొద్ది రోజుల నుండి చేపల వ్యాపారం చేసుకుంటూ తండ్రి కొడుకులు జీవనం సాగిస్తున్నారని, గత కొంతకాలం నుండి కూడా మృతుడు వెంకటేష్ కడుపునొప్పుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు అనేక ఆసుపత్రులులో చూపించినప్పటికీ సాధ్యం కాలేదని తీవ్ర కడుపునొప్పితో ఇబ్బంది పడుతున్న వెంకటేష్ మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని చనిపోయినట్లు ఎస్సై ఈ సందర్భంగా తెలియజేశారు. మృతుడి స్నేహితులు మాట్లాడుతూ::- స్నేహితుల దగ్గర ఆనందంగా కొన్ని ఏళ్లపాటు మాతో తిరుగుతూ ఆనందంగా గడిపారని వ్యక్తిగత విషయాలు మాకు తెలియనప్పటికీ కూడా మేమెంతో ఆదరిస్తూ వస్తున్నామని ఈరోజు చనిపోయినాడు అని తెలిసినప్పటికీ పెద్ద ఎత్తున స్నేహితులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి చూడటానికి వెళ్ళిన సమయంలో మృతుని వెంకటేష్ కు ముగ్గురు కూతుర్లు 1.ఒకరు హారిక తొమ్మిది సంవత్సరాలు 2.మౌనిక ఏడు సంవత్సరాలు3. అలేఖ్య నాలుగు సంవత్సరాలు ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో మృతుడి తండ్రి తల్లి రోదనలకు ఆసుపత్రి ప్రాంగణంలో చూసిన గ్రామ ప్రజలు, తోటి స్నేహితులు ఇతర ఇతర బంధువులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తుండడంతో విషాదఛాయలు అల్లుకున్నట్లు సమీప బంధువులు తెలిపినట్లు సమాచారం. కుటుంబ పెద్ద చనిపోవడంతో ముగ్గురు ఆడబిడ్డల పరిస్థితి ఏమిటా అని మృతుడి తండ్రి భావోద్వేయానికి గురైనట్లు బంధువులు తెలిపారు. ఎవరైనా దాతలు ఈ అమానవీయ సంఘటనను గుర్తించి ఆర్థిక సహాయం చేయవలసిందిగా మృతుని భార్యా పిల్లలు వేడుకున్నట్లు సమాచారం.

# నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

### సరిపడే రక్తనిధి అందుబాటులో ఉంచాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

### నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని, సిడి ప్రభుత్వ ఆసుపత్రిని, క్యాన్సర్ ఆసుపత్రిని, జిజిహెచ్ లోని రక్తనిధి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 07: అనంతపురం నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని, ప్రభుత్వ హోమియో వైద్యశాలను, సిడి ప్రభుత్వ ఆసుపత్రిని, క్యాన్సర్ ఆసుపత్రిని జిజిహెచ్ లోని రక్తనిధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.తనిఖీ చేశారు. శనివారం ముందుగా నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని తనిఖీ చేసి, రోజుకు ఎంతమంది రెడ్ క్రాస్ నుంచి రక్తం తీసుకు వెళుతున్నారు, నిన్న ఎంత మంది రక్తం తీసుకువెళ్లారు, ఇక్కడ మౌలిక సదుపాయాలు, టెక్నికల్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు, తదితర పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. తగినంత రక్తనిధి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రభుత్వ హోమియో వైద్యశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. హోమియో వైద్యశాలకు మందులు సరఫరా అవుతున్నాయా అంటూ ఆరా తీశారు. ఇక్కడ వైద్య సేవలు బాగా అందిస్తున్నారా అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల భవనాల స్థితిగతులను పరిశీలించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.తదనంతరం సిడి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి గదిని పరిశీలించి సదుపాయాలను, వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఇక్కడ రోజుకు 300 నుంచి 400 మంది రోగులు వస్తుండగా, అవసరమైతే మరింత మంది డాక్టర్లను నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డా. లక్ష్మణ్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డా.శంకర్ గౌడ్, టెక్నీషియన్ భాస్కర్, సిడి ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్లు డా. నవీన్, డా.లత, డా.కృష్ణవేణి, డా.మిథున్, డా.భారతి, రోగులు, తదితరులు పాల్గొన్నారు.

### నగరంలో శారద నగర్ లో ఉన్న క్యాన్సర్ యూనిట్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు

అక్కడ రోగులకు వైద్య సేవలు, సదుపాయాల కల్పన గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జిజిహెచ్)లోని రక్త నిధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఖైదీల వార్డు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రక్త నిధి కేంద్రంలో ఇప్పుడు ఏ విధమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉంది, ఇంకా ఏ విధమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరం అవుతుంది, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని, వాటి ఏర్పాటుకు అవసరమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్ఎంఓ డా.హేమలత, ఆర్ఎంవో డా.పద్మజ, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, ఎంఎస్ఐడిసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ పాస్ బుక్కులు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలి

### అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

### జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 07: ఈ పాస్ బుక్కులు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం రెవెన్యూ కు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు, డిఆర్ఓ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, డిఎం,సివిల్ సప్లైస్, డిఎస్ఓ, డిస్టిక్ రిజిస్ట్రార్,ర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి,జిల్లాలోని తహసిల్దారులు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దారులు, మండల సర్వేయర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి పొందే అర్జీలను నాణ్యత గా పరిష్కరించడంలో వెనుకబడి ఉన్నామన్నారు. వీటిని అధికారులు గమనించి ప్రతి అర్జీని సంపూర్తిగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. మ్యుటేషన్లు, కరెక్షన్లు, ఎఫ్ లైన్ పిటిషన్లు, పట్టాదారు పాస్ పుస్తకాలు, తదితర అంశాలను నిర్దేశిత గడువులోపే పూర్తిచేసేలా సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల్లో అర్జీదారులు అందించే దరఖాస్తులపై సమాచారాన్ని పొందేందుకు విధిగా ఒక సిబ్బందిని సచివాలయాల్లో ఉంచి అర్జీదారులకు సమాధానము ఇవ్వాలన్నారు. రెవెన్యూ సదస్సులను పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకుని నిర్వహించాలన్నారు. సదస్సు ప్రారంభంలో ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించి ఉంటే అక్కడికక్కడే వాటిని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలన్నారు. ఈరోజు తాను ఒక రెవెన్యూ సదస్సులో పాల్గొన్నానని, అక్కడ అన్ని రికార్డులను అందుబాటులో ఉంచారని, అలాగే గ్రామానికి చెందిన మ్యాప్ ను కూడా ఫ్లెక్సీ రూపంలో ప్రదర్శించారని తెలిపారు. అక్కడ తహసిల్దారు తనతో పదిమందికి పొజిషన్ సర్టిఫికెట్లు తనతో పంపిణీ చేయించారన్నారు. ఆ పొజిషన్ సర్టిఫికెట్లలో రెండవ వైపు ఆ పట్టాకు సంబంధించిన స్కెచ్, లబ్ధిదారుని ఫోటో,ఆమె ఉన్న స్థలంతో పాటు ఆ పక్కన ఉన్న స్థలాన్ని కూడా ఫోటోలో ఉండేలా ముద్రించాలని, అందులో వేలిముద్ర మరియు సంతకం కూడా ఉండేలా చూడాలన్నారు. ఇందుపై వచ్చేవారం నుంచి తనకు నివేదిక అందించాలన్నారు. అలాగే సదస్సుల్లో ఆ గ్రామాల్లో ఎంత పంట సాగు చేశారు, తదితర వివరాలను కూడా సేకరించాల్సి ఉంటుందన్నారు. సిసిఆర్ కార్డ్స్ కూడా ఎన్ని ఉన్నాయి పరిశీలించాలన్నారు. రెవెన్యూ సదస్సులో రీ సర్వేపై వచ్చిన అర్జీలను కూడా ఆన్లైన్ చేయాల్సి ఉంటుందన్నారు.విలేజ్ సర్వేయర్, వీఆర్వో కలిసి ఎప్పటికప్పుడు గ్రీవెన్స్ లను పరిష్కరించాలన్నారు. ఇందుకు సంబంధించి జాయింట్ కలెక్టర్ వారికి లక్ష్యాలను కూడా కేటాయిస్తారన్నారు.వాటి పురోగతిపై తహసిల్దార్లు మానిటర్ చేయాల్సి ఉంటుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పై కూడా ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా లబ్ధిదారులనుంచి అభిప్రాయాన్నితెలుసుకుంటోందని, ఈ అంశాల్లో సిబ్బంది ప్రతి ఒక్కరు వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేయాలన్నారు. వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ఆయన సూచించారు. ఎక్కడ కూడా పెన్షన్ పంపిణీలో అవినీతి అన్నది రాకూడదన్నారు. అలాగే ధాన్యం సేకరణ పై కూడా ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటోందని, వారికి ధాన్యపు సేకరణ కోసం అవసరమైన సంచులు అందించాలని,వారికి మద్దతు ధర, అలాగే 48 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా సంబంధిత శాఖతో జాయింట్ కలెక్టర్,సివిల్ సప్లైస్ డిఎం, తదితరులు మాట్లాడి రైతుల ఖాతాలో 48 గంటల్లోపు నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సేవకు సంబంధించిన అర్జీలను కూడా సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీవోక్ సర్టిఫికెట్లు ఎక్కువ శాతం వస్తోందని వీటిని జారీ చేసే సమయంలోనే ఒకటికి రెండు సార్లు పరిశీలించి తప్పులు లేకుండా సర్టిఫికెట్లను జారీ చేయాల్సి ఉంటుందన్నారు. చుక్కల భూములకు సంబంధించి గతంలో చక్కటి చెక్ లిస్టు తయారు చేయడం జరిగిందని, ఆ చెక్ లిస్టు ఆధారంగానే ప్రతి ఒక్కరు అందుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాటి పరిష్కారంలో ఎలాంటి అవినీతికి తావివ్వకూడదని హెచ్చరించారు. ఇంటర్నెట్ సౌకర్యానికి సంబంధించి ఆ ప్రాంతంలో ఏ కంపెనీ సర్వీస్ బాగుంటుందో ఆ కంపెనీ సర్వీస్ పొందేలా వారికే ఆప్షన్ను ఇవ్వాలని సూచించారు. ఈ పాస్ బుక్కులు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఇది ఒక మంచి సేవ అని ఇందుకు 150 రూపాయలు చెల్లిస్తే ఈ పాస్ బుక్కును చక్కగాముద్రించి ఇవ్వడం జరుగు తుందని ప్రజల్లో తెలియ చెప్పాలన్నారు. మ్యుటేషన్ తదితరాల్లో ఆ లబ్ధిదారు యొక్క ఫోన్ నెంబరు, ఆధార్ నెంబర్ ని కూడా చేర్చాల్సి ఉంటుందన్నారు.

# కూటమి పాలనలో అనారోగ్యశ్రీ పాలైన ఆరోగ్య శ్రీ



వేంపల్లె (కదిలించే వార్త) జనవరి 07: కూటమి పాలనలో ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యశ్రీ కావడం శోచనీయమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదలకు కూడా ఉచితంగా మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో 2007లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో సిఎంగా వైఎస్ఆర్ వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఈ పథకం బ్రహ్మాండంగా అమలై నట్లు చెప్పారు. కొన్ని లక్షల మంది రోగులు యమ ధర్మరాజు వద్దకు పోయి తిరిగి వచ్చారని చెప్పారు. కొన్ని లక్షల మందికి పునర్జన్మ ను ఆరోగ్య శ్రీ పథకం ఇచ్చిందని తెలిపారు. దురదృష్టవశాత్తూ టిడిపి, వైసీపీ కూటమి ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని చెప్పారు. అనేక సందర్భాల్లో నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ క్రింద సేవలు నిలిపివేసినట్లు చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన 7 నెలల కాలంలోనే నెట్ వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ 4సార్లు ప్రభుత్వానికి పెండింగ్ బిల్లులు చెల్లించని పక్షంలో ఆరోగ్య శ్రీ స

# గండి క్షేత్రంలో లక్ష లీటర్ల వాటర్ ట్యాంక్



కడప జిల్లా (కదిలించే వార్త) జనవరి 07: చక్రయపేట మండలం గండి క్షేత్రం వారు ఈరోజు ఉదయం కడప జిల్లా, జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) శ్రీమతి సి. ఓబులమ్మ గారిని వారి చాంబర్లో కలిసి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం గండి క్షేత్రమునకు లక్ష లీటర్ల ఓవర్ హెడ్ త్రాగునీటి ట్యాంకు నిర్మాణమునకు, జిల్లా పరిషత్ వారి నిధులతో నిర్మించవలెనని వారికి అర్జీని ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ. వి కేసరిస్వామి, ఆలయ మాజీ చైర్మన్ శ్రీ కల్లూరు వెంకటస్వామి మరియు జె .వెంకటసుబ్బయ్య, సహాయ కమిషనర్ కార్యనిర్వాహణ అధికారి, శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం, గండి క్షేత్రం. వారు కలిసి జెడ్పి పి సీఈఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# ఎస్సీ కులగణనపై 12వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్.



అనంతపురము (కదిలించే వార్త) జనవరి 07:ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్. తెలిపారు. జనవరి,07వ తేదీతో గడువు ముగియనుండటంతో మరొక 5 రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 12వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 16వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 20వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

# జెమినీ ప్రసాద్ కి ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యాలయం ప్రతినిధుల ఘన నివాళి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే సోదరుడు సుందర్, తెలుగు యువత లక్ష్మీ నరసింహా

### మీడియా రంగానికి జెమినీ ప్రసాద్ చేసిన సేవలు వెలకట్టలేనివి.. సుందర్

### ఆయన జీవితమంతా నిస్వార్థంగా బ్రతికారు.. లక్ష్మీనరసింహా



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 07: అనంతపురం జిల్లా మీడియా రంగంలో తొలి తరం జర్నలిస్ట్ జెమినీ ప్రసాద్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యాలయం ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే స్థానికంగా లేకపోవడంతో పాటు ఆయన సోదరుడు సుందర్ కుమార్ తో పాటు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహా పాత్రికేయుల సందర్శనార్థం ప్రెస్ క్లబ్ లో ఉంచిన ప్రసాద్ పార్థివదేహం వద్ద సంతాపం తెలిపారు. జెమిని ప్రసాద్ పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుందర్ మాట్లాడుతూ మీడియా రంగానికి ప్రసాద్ అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు. ఆయన గత కొన్ని రోజులుగా ఫీల్డ్ లో యాక్టీవ్ లేనప్పటికీ నిత్యం ప్రసాద్ పేరు వినిపిస్తుంటుందన్నారు. అలాంటి వ్యక్తి దూరమవడం చాలా బాధాకరమన్నారు. తన సోదరుడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా దీనిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసినట్టు తెలిపారు. మరోవైపు తెలుగు యువత లక్ష్మీనరసింహా మాట్లాడుతూ ప్రసాద్ లాంటి జర్నలిస్టును తాను ఇప్పటి వరకు చూడలేదన్నారు. ఏరోజు ఆయన స్వార్థం కోసం ఆలోచించలేదన్నారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం మీడియా రంగానికి తీరని లోటన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా లోని చౌకధాన్యపు దుకాణాములపై ఆకస్మిక తనిఖీలు



కదిరి **(కదిలించే వార్త) జనవరి 07:** ఎఫ్ పి షాప్ నెం: -1282018, అడపాల వీధి, కదిరి టౌన్ డీలర్ షాజియ బేగం, (అన్న) మహమ్మద్, ఆసిఫ్, యఫ్ పి షాప్ నెం: -1282022, కుటాగుల్ల గ్రామము, కదిరి మండలం డీలర్ లీలావతి, రామకృష్ణ రెడ్డి. తనిఖీల యందు పై రేషన్ షాప్ లలో పుస్తక మరియు భౌతిక నిల్వల లో నిత్యావసరాల చట్ట ప్రకారం ఉండవలసిన వాటికన్నా ఎక్కువ వ్యత్యాసాలను గుర్తించడం జరిగినది.ఎక్కువ వ్యత్యాసములు ఉండుట , 1955 ప్రకారం నేరము. కనుక భౌతిక నిల్వలను జప్తు చేసి స్థానిక రెవిన్యూ అధికారులకు అప్పగించి, , 1955 మేరకు పై రేషన్ షాపు డీలర్ లపై 6 కేసులు నమోదు చేయించడమైనది. తనిఖీ అధికారులు శ్రీ బి. సురేష్ కుమార్‌బీ మరియు బి. సురేంద్రనాథ్, డిప్యూటీ తహసిల్దార్, కదిరి మండలం మరియు సిబ్బంది.

## విడపనకల్ లో రెవెన్యూ సదస్సు



విడపనకల్, **(కదిలించే వార్త) జనవరి 07:** మండల కేంద్రము లో ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఎమ్మార్ఒ సునీత ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సుకార్య క్రమం నిర్వహించారు.ముందుగా ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశంను ప్రజలకు తెలిపారు. గ్రామస్తులు తమ సమస్యలను అధికారులు కు తెలియజేస్తూ,అర్జీల రూపం లో అందజేసారు.ప్రజలు నుండి భూసమస్య ఇతర సమస్యల పై అర్జీలను అధికారులు తీసుకున్నారు. ఈ కార్యక్రమం నందువిడపనకల్ మండల స్థాయి అధికారులు,గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, సర్పంచుతిమ్మరాజు ఎంపిపి కరణం పుష్పావతి,జెడ్పీటీసీ హనుమంతు,సీనియర్ నాయకులు హనుమంతు, రామాంజనేయులు, బండి శ్రీనివాసులు,స్కూల్ చైర్మన్ బండి పాపారాయుడు.గ్రామ పెద్దలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.




## హోంమంత్రి అనితమ్మ ప్రచార రథంలో ప్రధాని మోదీ విశాఖ రోడ్ షో






విశాఖపట్నం **(కదిలించే వార్త) జనవరి 07:** హోంమంత్రి వంగలపూడి అనిత ప్రచార రథంపై భారత ప్రధాని నరేంద్రమోదీ బుధవారం రోడ్ షో నిర్వహించనున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన అనంతరం విశాఖ సిద్ధి వినాయక ఆలయం నుంచి సభ వేదికవరకూ నిర్వహించే ప్రధాని రోడ్ షో కోసమే తీర్చిదిద్దిన హోంమంత్రి ప్రచారరథం ప్రత్యేకాకర్షణగా నిలవనుంది.

## మూడు గొర్రెల పెంపకం దార్ల సంఘాలు టిడిపి కైవసం



ఆత్మకూరు **(కదిలించే వార్త) జనవరి 07:** ఆత్మకూరు మండల పరిధిలోని రంగంపేట గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడిగా అహోబిలం, ఉపాధ్యక్షుడిగా నల్లప్పతోబాటు మరో ఐదు మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు . పి సిద్ధరాంపురం అధ్యక్షుడిగా పిల్లల శివన్న, ఉపాధ్యక్షుడిగా మూడిళ్ల పెద్దన్న, మరో ఐదు మంది సభ్యులుగాను , వేపచెర్ల అధ్యక్షుడిగా బచ్చలయ్య, ఉపాధ్యక్షుడిగా వెంకటరాముడు, మరో ఐదు మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మూడు సొసైటీలో టిడిపి కైవసం చేసుకుంది. మంగళవారం ఈ మూడు సొసైటీలకు ఎన్నికలు జరిగాయి .

## పింఛన్లు తనిఖీ చేసిన రాష్ట్రస్థాయి బృందాలు



ఆత్మకూరు **(కదిలించే వార్త) జనవరి 07:**జిల్లా వైద్యాధికారి మంజూరు చేసిన రు.15000 లు విలువ గలిగిన పింఛన్లను రెండు రాష్ట్రస్థాయి బృందాలు మంగళవారం ఆత్మకూరు మండలంలో తనిఖీ చేపట్టారు .ఇలాంటి పింఛన్లు మండల పరిధిలో 42 మందికి అందుతున్నట్లు ఎంపీడీవో లక్ష్మీ నరసింహ తెలియజేశారు .ము ల ,తోపుదుర్తి , పి. యాలేరు , బి యాలేరు , తలుపూరు గ్రామాలలో తనిఖీ నిర్వహించారు. ఒక్కొక్క బృందంలో ఇద్దరు డాక్టర్లు , స్థానిక వైద్య సిబ్బంది ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు .

## వచ్చే ఎడాదిలో ఐఐఐ టిలో రెండు కొత్త కోర్సులు ఏర్పాటు ప్రయత్నాలు ..



వేంపల్లె **(కదిలించే వార్త) జనవరి 07:** ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీలో వచ్చే విద్యా సంవత్సరంలో రెండు కొత్త కోర్సులైన ఆర్టిఫిషియల్ లెర్నింగ్ (ఎ-ఐ), మిషన్ లెర్నింగ్ (ఎం.ఎల్) కోర్సులను ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆర్జీయూకేటీ యూనివర్సిటీ రిజిస్టర్ అమరేంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీలను రిజిస్టర్ అమరేంద్ర కుమార్ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా తో కలిసి పరిశీలించారు. అలాగే విద్యార్థులతో, అధ్యాపకులతో వేరు వేరుగా కలిసి విద్య బోధనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సెమిస్టర్ పరీక్షల్లో విద్యార్థులు అందరూ వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. అ దిశగా అధ్యాపకులు విద్య బోధన చేయాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులు కూడ ప్రణాళిక బద్దంగా చదివి రెమిడియల్స్ లేని విద్యార్థులుగా నిలవాలని కోరారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో పియుసి-2 చదువుతున్న విద్యార్థులు ఏవరైనా పియుసి-1 ఫెయిల్ అయిన విద్యార్థులు ఉంటే అలాంటి విద్యార్థులకు ప్రతి రోజూ సాయంత్రం ఈనెల 20 వ తేది నుండి రెమిడియల్స్ తరగతి గదులు నిర్వహించి పరీక్షలకు పంపడం జరుగుతుందని చెప్పారు. పియుసి-2 పూర్తి అయ్యే సరికి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి ఇంజనీరింగ్ - 1లో చేరే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. విద్య పట్ల విద్యార్థులు నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. అధ్యాపకులు కూడ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందివ్వాలని సూచించారు. భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉండే ఆర్టిఫిషియల్ లెర్నింగ్, మిషన్ లెర్నింగ్ కోర్సులను ఏర్పాటుకు చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. కొత్త కోర్సులు ఏర్పాటు కోసం పియుసి, ఇంజనీరింగ్ కరికులమ్ లో మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, అకాడమిక్ డీన్, స్టూడెంట్ వెల్ఫేర్ ఢీన్, ఆర్థిక అధికారితో పాటు విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మంచి ఆహార అలవాట్లను అలవర్చుకోవాలి




వేంపల్లె **(కదిలించే వార్త) జనవరి 07:** ప్రతి ఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్వాతి సాయి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఆవోప మహిళా విభాగ్ ఆధ్వర్యంలో మహిళల్లో పౌష్టికాహార ప్రాధాన్యత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తిని అనుసరిస్తూ పూర్తిగా కాలుష్యపు కోరల్లో చిక్కుకొని పోయిన ప్రస్తుత కాలంలో మహిళల యొక్క ఆరోగ్య పరిరక్షణ నిత్యజీవితంలో పౌష్టికాహార ప్రాధాన్యత ఎంతో అవసరం ఉన్నారు. మహిళల్లో మంచి ఆహారపు అలవాట్లతో పాటు శరీరానికి తగు వ్యాయామం ఉన్నచో అన్ని రకాల క్యాన్సర్లకు దూరంగా ఉండవచ్చునున్నారు. అంతేకాకుండా పరిసరాల పరిశుభ్రత పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోప మహిళా విభాగ అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ, ఏఎన్ఎం తులసి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములు మింగేస్తున్న భూ బకాసురుడు....

### కబ్జాదారుని కాపాడేందుకు అధికారుల కీచక పర్వం....

గార్లదిన్నె, **(కదిలించే వార్త) జనవరి 07:** గార్లదిన్నె మండల పరిధిలోని ఇల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలో గల కొందరి దళితుల భూములపై ఓ అగ్రవర్ణ భూ బకాసురుడు కన్నేసి దొరికినంత మేరకు కబ్జా చేసి దళితుల భూములు మింగేసాడని సంబంధిత దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఇల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలో గల పలు సర్వే నెంబర్లలో దాదాపు 10 నుంచి 15 ఎకరాల మేరకు దళితుల భూములను అన్యాక్రాంతం చేశాడని, సంబంధిత దళితులకు తెలియకుండా వారికి ఎటువంటి ప్రాథమిక సమాచారం లేకుండా గుట్టు చప్పుడు కాకుండా మింగేసారని సమాచారం. హైదరాబాదుకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తి గతంలో ఈ ప్రాంతంలోని కొన్ని భూములను కొనడానికి వచ్చినప్పుడు అదే అదునుగా తీసుకొని కల్లూరు గ్రామానికి చెందిన వ్యక్తి మరియు ఇల్లూరు గ్రామానికి చెందిన మరో వ్యక్తి కలిసి దళితుల భూములు కాజేస్తే ఎవరు అడ్డు చెప్పరని, అంతంత మాత్రమే ఉన్న ఆర్థిక స్తోమతతో దళితులు ఏ విధంగానూ ప్రశ్నించలేరని నెపంతో కన్నేసి పక్కా పథకం ప్రకారం కొందరి అధికారుల సహకారంతో గుట్టు చప్పుడు కాకుండా వాటిని సంబంధిత రైతులకు ఎటువంటి సమాచారం లేకుండా వారి పేరిట రిజిస్టర్ చేయించుకొని దురాక్రమణ చేశారని దళిత రైతులు తెలియజేస్తున్నారు. ఈ భూములు తమ తాత ముత్తాతల కాలం నుంచి ఈ రైతుల



అధీనంలోనే ఉంటుండగా సంబంధిత రైతుల నుంచి ఎటువంటి ధ్రువపత్రాలు గాని సంతకాలు కానీ లేకుండా వేరే వ్యక్తుల ద్వారా కేవలం ఓటర్ ఐడి రేషన్ కార్డుల ద్వారానే తమ పేరు మీద బోగస్ రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం జరిగిందని సంబంధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యంగా విషయం తెలుసుకున్న రైతులు రెవెన్యూ అధికారులను సంప్రదించగా తమకేమీ తెలియనట్టు, తమకేమీ పట్టనట్టు చాలా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారంటూ రైతులు చెప్పుకోస్తున్నారు. రైతుల పక్షాన వంశపారంపర్యపు ధ్రువపత్రాలు పక్కాగా ఉన్నప్పటికీ వారి ప్రమేయం లేకుండా ఎలా రిజిస్టర్ అయ్యాయని రైతులు ప్రశ్నించగా అధికారులు చాలా నిర్లక్ష్యంగా మీరు కోర్టుకు వెళ్లి తేల్చుకోవాలి అంటూ సమాధానం ఇచ్చారని వాపోతున్నారు. సంబంధిత పత్రాలు లేకుండా వన్ బి అడంగల్ ను కూడా ఎక్కించారని దీనిపై రైతులు అధికారులను ప్రశ్నించగా ఇది మా పరిధిలో లేదంటూ మీరు కోర్టుకే వెళ్లి తేల్చుకోవాలంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని, ఇందులో అధికారులు కీలక పాత్ర పోషిస్తూ కబ్జాదారులను కాపాడేందుకే దళిత రైతులను అన్యాయం చేసే విధంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని సంబంధిత దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు కబ్జాదారుడు ఈ భూములను మరొక వ్యక్తికి అమ్మగా ఎటువంటి ప్రాథమిక విచారణ కూడా చేయకుండా వన్ బి అడంగల్ జారీ చేశారని సదరు రైతులు ఆవేదన చేస్తూ, రెవిన్యూ అధికారులకు మొరపెట్టుకుంటున్నప్పటికీ వారి అర్ధనాథాలు వినకుండా సమస్యాత్మకమైన భూములను వివాదాస్పద భూముల జాబితాలో చేర్చకుండా వన్ బి అడంగల్ జారీ చేయడం, దళితుల భూములని తెలిసినప్పటికీ అక్రమంగా ఎటువంటి ఆధారాలు లేకుండా రిజిస్టర్ చేయడం, అనేక అనుమానాలకు తావిస్తోంది. అధికారుల నిర్లక్ష్య ధోరణి దళితులపై అధికారులకు ఉన్న చులకన భావాన్ని వ్యక్తపరుస్తున్నాయని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి అన్యాక్రాంతమవుతున్న దళితుల భూములను కాపాడి దళితులకు తగిన న్యాయం జరిపించాలని కోరుతున్నారు.


# ట్రస్ట్ పేరిట వరస్ట్ పనులు....

- హిందూపురం ఆశ్రమం అడ్డాగా అడ్డదారులు..
- పాస్టర్ అవతారంలో మోసాలు దందాలు అక్రమ వసూళ్లు..
- మైనర్లను.. నడి వయసు అనాధలను.. ఒంటరి మహిళలను కూలీలుగా మార్చిన ఘనుడు...
- పెద్దమనిషి ముసుగులో పెడదారి పట్టిన ఈ నకిలీ పాస్టర్ వ్యవహారాన్ని వెలుగులోకి తెస్తాం..

హిందూపురం**(కదిలించే వార్త) జనవరి 07:** నిస్వార్థంతో ఇతరులకు సహాయం చేసే దాన్నే సేవ అంటారు. అయితే.. కొందరు అతి తెలివి కలిగిన వ్యక్తులు సేవ ముసుగులో చేస్తున్న ఆకృత్యాలు ఎన్నో ఇటీవల వెలుగులోకి వచ్చాయి. మరికొందరైతే మరింత బరితెగించిన వ్యవహారాలు సభ్య సమాజం ఎవగించుకునే స్థాయికి దిగజారాయి. అందుకు ఏ మాత్రం తీసిపోదు ఈ ఘనుడు. హిందూపురం ఆశ్రమం అడ్డాగా అడ్డదారులు తొక్కుతున్న ఈ నకిలీ పాస్టర్ వ్యవహారం కదిలించే వార్త దృష్టికి వచ్చింది. తనకు తాను సచీవలుడిగా సొంత డబ్బా కొట్టుకునే ఈయన గారి వ్యవహారాన్ని ఓసారి లోతుగా పరిశీలిస్తే అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. నకిలీ పాస్టర్ గా అవతారం ఎత్తి చేస్తున్న మోసాలు అన్నీ ఇన్ని కావు. మోసాలు, దందాలు, అక్రమ



వసూళ్లు ఇతని దినచర్య. ఇక ఆశ్రమాన్ని అడ్డం పెట్టుకొని అనాధలుగా మారిన మైనర్లను, దిక్కు ముక్కు లేని నడి వయసు అనాధలను.. ఒంటరి మహిళలను కూలీలుగా మార్చి వారిద్వారా కూడా సంపాదిస్తున్నట్లు తెలిసింది. పెద్దమనిషి ముసుగులో పెడదారి పట్టిన ఈ నకిలీ పాస్టర్



వ్యవహారం గురించి తెలిస్తే ఎవరైనా దేహశుద్ధి చేయక మానరేమో. నిజమే అంత నీచపు స్థాయిలో ఉంటాయి ఇతని వ్యవహారాలు. ఒకటా రెండా.. చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. రాసుకుంటూ పోతే చాంతాడే అవుతుంది. అలా అని కదిలించే వార్త వాస్తవాలను పక్కన పెట్టదు. ఇతగాడి ప్రతి వ్యవహారాన్ని పాఠకులకు పూస గుచ్చినట్టుగా వివరిస్తాం. రానున్న కథనాల్లో ఆశ్రమం పేరిట బిల్ బుక్ వసూళ్ల మాటేమిటి...? మహిళల ట్రాపింగ్ వెనక మర్మమేమిటి...? నాలుగు సంవత్సరాల కాలంలో భవన నిర్మాణ కూలీ నుండి కోట్లకు పడగెత్తిన కిటుకేమిటి..? మైనర్లను కూలీలుగా మారుస్తూ అక్రమ సంపాదన దేనికోసం...? ఇలా అనేక



అంశాలు కులంకుషంగా పాఠకులకు వివరిస్తూనే.. అధికారుల దృష్టికి కదిలించే వార్త తీసుకెళ్తుంది. సేవ ముసుగులో చేస్తున్న ఆకృత్యాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నకిలీ పాస్టర్ బండారం బయటపెడుతుంది కదిలించే వార్త. ట్రస్ట్ పేరిట వరస్ట్ పనులు మరో కథనంలో.

# కేటీఆర్ కేసులో హైకోర్టు ఆర్డర్ కాపీలో కీలక అంశాలు

హైదరాబాద్, జనవరి 07: ఫార్ములా ఈ వ్యవహారం కేసులో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టి వేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్... మంగళవారం తన ఆదేశాల్లో కీలక అంశాలను ప్రస్తావించారు. కేబినెట్ ఆమోదం, ఫైనాన్స్ క్లియరన్స్ లేకుండా నగదు ఫారెన్ కంపెనీకి వెళ్లడంపై విచారణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఇక హెచ్ఎండీఏ.. తన పరిధికి మించి నగదును బదిలీ చేసిందన్నారు. కేటీఆర్ ఆదేశాల మేరకు నగదు చెల్లింపులు జరిగాయని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ చెల్లింపుల వల్ల లబ్ది పొందింది ఎవరు అనే అంశంపై ఇన్వెస్టిగేషన్ జరగాల్సి ఉందని న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు. ఇక ఈ కేసులో ప్రైమాఫేసియా నిరుపణ అయిందన్నారు. దీంతో అంతిమ లబ్దిదారుడు ఎవరో బయటకు రావాల్సి ఉందని తన ఆదేశాల్లో జస్టిస్ లక్ష్మణ్ స్పష్టం చేశారు. మరోవైపు ఈ కేసులో కేటీఆర్ తరఫు న్యాయవాది సిద్ధార్థ ధవే వాదిస్తూ.. ఈ వ్యవహారంలో అధికార దుర్వినియోగం జరగలేదన్నారు. ఆయన వాదనలను హైకోర్టు అంగీకరించలేదు. అలాగే దవే ప్రస్తావించిన అంశాలు ఈ కేసుకు వర్తించవంటూ హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. దర్యాప్తు సంస్థల అధికారాలను కోర్టులు అడ్డుకోలేవని పేర్కొంది. అయితే.. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయడానికి కొన్ని పరిమితులు ఉంటాయని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ కారు రేస వ్యవహారంలో నిబంధనలకు విరుద్దంగా ఈఎఫ్ఓకు నిధులు బదలాయింపు.. అగ్రిమెంట్‌కు ముందే నిధులు చెల్లింపు వల్ల ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరోపణలు గుప్పించింది. ఆ క్రమంలో ఈ వ్యవహారంపై విచారణ జరపాలని ఏసీబీని ప్రభుత్వం ఆదేశించింది.





### మరికొద్ది రోజుల్లో బడ్జెట్ .. ఎలా ఉండబోతోంది?

ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి పేర్లను ఏసీబీ చేర్చింది. మరోవైపు ఏసీబీ కేసు ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేసు నమోదు చేసింది. అయితే ఈ కేసులో విచారణలో భాగంగా జనవరి 6 వ తేదీ హాజరుకావాలని కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈ విచారణకు హాజరయ్యేందుకు కేటీఆర్.. తన న్యాయవాదితో కలిసి ఏసీబీ కార్యాలయానికి వెళ్లారు.

### భూకంపం: 95 మంది మృతి

అయితే ఈ విచారణలో పాల్గొనేందుకు న్యాయవాదికి అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో కేటీఆర్ ఏసీబీ కార్యాలయం నుంచి వెనుతిరిగారు. ఈ నేపథ్యంలో ఈ కేసు విచారణకు హాజరుకావాలంటూ సోమవారం ఏసీబీ అధికారులు కేటీఆర్ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేసిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు ఇదే కేసులో జనవరి 7వ తేదీన అంటే.. ఈ రోజు ఈడీ విచారణకు కేటీఆర్ హాజరు కావాల్సి ఉండగా.. ఆయన గడువు కోరారు. దీంతో జనవరి 16వ తేదీన విచారణకు హాజరు కావాలని కేటీఆర్‌కు సూచించింది. 2022, అక్టోబర్‌లో ఫార్ములా ఈ కారు రేసుకు సంబంధించి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈఎఫ్ఓతో ఒప్పందం చేసుకుంది. సీజ్ 9, 10,11,12 రేసులను నిర్వహించాలనేది ఈ ఒప్పందం ఉద్దేశం. అయితే 2023 ఫిబ్రవరిలో సీజన్ 9 రేసులు జరిగాయి. సీజన్ 10 కి సంబంధించి ప్రమోటర్‌గా వ్యవహరించిన సంస్థ ముందుకు రావడంతో అంతకు ముందున్న త్రైపాక్షిక ఒప్పందం కాస్తా.. ద్వైపాక్షిక ఒప్పందంగా మారింది. ఇది నిబంధనల ఉల్లంఘన చోటు చేసుకుందని ప్రభుత్వం వాదిస్తోంది.


## కంప చెట్లల్లో ట్రాన్స్ఫార్మర్... నిద్రమత్తులో విద్యుత్ అధికారి.....



గార్లదిన్నె మండలంలోని **(కదిలించే వార్త) జనవరి 07:** కల్లూరు గ్రామపంచాయతీ పాతకల్లూరు గ్రామంలో గల ఓ కాలనీ యందు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కంపచెట్లలో ఉండి కాలనీవాసులు అనేక రకాలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలనీలోని ఒక ఖాళీ స్థలంలో ఉండగా ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంప చెట్లు ఏపుగా పెరిగి కరెంటు తీగలను తాగుతూ ప్రమాదకర స్థాయిలో ఉన్నా కూడా అధికారులు పట్టించుకోవడం లేదని, వర్షాకాలంలో ట్రాన్స్ఫార్మర్ చుట్టుపక్కల ప్రాంతమంతా నీరు నిండి విద్యుత్ షాకు ఇళ్లకు కూడా అర్థింగ్ వచ్చి పలుమార్లు ఇబ్బందులు పడినట్టు కాలనీవాసులు చెబుతున్నారు. ఈ విషయం పై ఫిర్యాదు చేసిన విద్యుత్ అధికారి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని, కనీసం ఒక్కసారి కూడా కాలనీ వైపు తిరిగి చూడలేదని,ఏళ్ల తరబడి సమస్య ఉన్న పట్టించుకునే నాథులు కరువయ్యారని, రాత్రిపూట ఫీజు పోతే, ఫీజు వేయడానికి ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వెళ్లడానికి కంపచ్చెట్లలో దారి లేక, మురికి కాలువ నీరు కరెంటు స్థంభం చుట్టూ చేరి వెళ్ళటానికి కూడా వీలు లేనట్టు ఇబ్బందికర పరిస్తితులలో ఉండి ఇబ్బంది పడుతున్నారని, రాత్రిపూట కరెంటు పోతే కాలనీ ప్రజలు మొత్తం బుడ్డిల వెలుతురులో బతకాల్సిందేనని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



## ఇరిగేషన్ శాఖ అధికారులకు గుడ్ న్యూస్




అమరావతి, జనవరి 07: సమస్యలను పరిష్కరించి.. అడ్‌హాక్ పదోన్నతులకు ఉన్న అడ్డంకులను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఇరిగేషన్ శాఖ అధికారులకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు భరోసా ఇచ్చారు. మంగళవారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడిని ఇరిగేషన్ ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. గత ప్రభుత్వ హయాంలో పదోన్నతులు లేక ఎంతో నష్టపోయామని మంత్రి రామానాయుడు దృష్టికి వారు తీసుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు పైవిధంగా స్పందించారు. గత జగన్మోహన్ రెడ్డి తుగ్లక్ పాలన ఫలితంగా అన్ని శాఖల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా డీఈ స్దాయి నుంచి సీఈ స్దాయి వరకు వందల సంఖ్యలో ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు లబ్దిపొందనున్నారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో.. సంక్షేమంపై దృష్టి పెట్టారు. దీంతో రాష్ట్రాభివృద్ధిని అంతగా పట్టించుకోలేదు. దాంతో బటన్ నొక్కే కార్యక్రమాన్ని మాత్రం గత ఐదేళ్లో నిరంతరాయంగా కొనసాగించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా పోయింది. రహదారులు లేవు. పరిశ్రమలు లేవు, ఉపాధి లేదు. అదీకాక రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు సైతం పక్క రాష్ట్రంలోకి తరలిపోయాయి. ఇక గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఏపీకి వచ్చిన లూలూ సంస్థ సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు నిరాకరించింది. ఈ సంస్థ సైతం తెలంగాణలో పెట్టుబడులు పెట్టింది. ఇక 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు.. కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది.

## సంపాదకీయం

# ఆదివాసుల సమస్య అడవికే పరిమితమా?

కష్టాలు వేరుబీ అణిచివేత వేరు. కష్టాలు అందరికీ వుంటాయి. గౌతమ్ ఆదానీకీ, నరేంద్ర మోదీకీ కూడా కష్టాలు వుంటాయి. ప్రపంచంలో అందరికన్నా ఎక్కువగా అణచివేతకు గురవుతున్నది ఎవరూ? అని ప్రశ్నించుకుంటే మాత్రం మనకు రెండు సమూహాలు గుర్తుకు వస్తాయి. మొదటిదిబీ ఆదివాసులు. రెండోదిబీ ముస్లింలు. ఆదివాసీ, ముస్లిం సమూహాలు ఈ భూమి మీద వుండడం మెగా కార్పొరేట్లకు ఇష్టం లేదు. ఎందుకంటే, ఆదివాసుల కాళ్ళ కింద వుండే ఖనిజాలు, ముస్లిం దేశాల్లో వున్న చమురు నిల్వలు మొత్తంగా వాళ్ళకు కావాలి. రాజకీయాలను, ఆర్థిక వ్యవస్థను మనం తరచూ విడదీసి చూస్తుంటాం. అవి ఒకే శరీరానికి వున్న రెండు తలలు అనుకోం. పైగా, మోదీ ప్రధాని కావడం వల్ల కొన్ని మెగా కార్పొరేట్ల సంపద పెరుగుతోంది అనే అపోహలో ఉంటాము. కానీ తమ సంపదను పెంచుకోవడానికి మెగా కార్పొరేట్లు తగిన ప్రధానమంత్రిని కూడా ఎన్నుకోగలవేమో అన్న ఆలోచన మనకు రాదు. ఆదివాసులు, ముస్లింలను అంతరించిపోతున్న జాతులు అనాల్సినంతగా పరిస్థితులు మారిపోతున్నాయి. చంపాల్సిన కుక్కను పిచ్చిది అని ప్రచారం చేయాలన్నది ఓ కుటిలనీతి. ఇప్పుడు ఆదివాసులు, ముస్లింల మీద అలాంటి కుటిల ప్రచారమే జరుగుతున్నది. “ఆదివాసులు అనాగరీకులుబీ ముస్లింలు మూరు?లు”...- ఇదీ ఆ ప్రచారం సారాంశం. ఈ ప్రచారాన్ని ఎక్కువమంది నమ్మరు. కానీ ఓటర్లలో ఓ మూడోవంతు నమ్మి ఓటేసినా దేశాధినేతలు మళ్ళీమళ్ళీ గెలువగలరు. ఆ మధ్య కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని ఒక ప్రయత్నం మొదలెట్టింది. ముస్లిం సమూహాన్ని ఇబ్బంది పెట్టడానికి తాము ఒక చట్టాన్ని తెస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ పెద్దలు గట్టి సంకేతాలు ఇచ్చారు. తమ ప్రత్యేక ఉనికిని కోల్పోతున్నట్టు ముస్లిం సమాజం కూడ ఆందోళన చెందింది. మైదాన సమాజం ‘అనాగరికులు’ అంటూ తరచూ కించపరిచే ఆదివాసులకు ఈ చట్టం వెనుకనున్న అసలు కుట్ర అర్థం అయింది. మన దేశంలో ప్రస్తుతం ఏడు వందల రకాల ఆదివాసీ సమూహాలు ఉన్నాయి. ప్రతి ఒక్క సమూహమూ ప్రత్యేకమైన ఆచార వ్యవహారాలని పాటిస్తాయి. వైవిధ్యపూరితమైన తమ సంస్కృతిని అంతం చేయడానికే ఉమ్మడి పౌర స్మృతిని తెస్తున్నట్టు వాళ్ళకు బోధపడింది. ఆదివాసి సంఘాలు ఝార?ండ్‌లో పెద్ద సభ జరిపి ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళన చేయాలని తీర్మానం చేశాయి. నక్సల్‌బరీ - శ్రీకాకుళం రైతాంగ సాయుధ ఉద్యమాల రూపంలో భారత గడ్డ మీద కమ్యూనిజానికి తిరిగి ప్రాణం పోసింది ఆదివాసులే. ఆ ఉద్యమాలను చూసి ఉలిక్కిపడిన ప్రభుత్వాలు మైదాన ప్రాంతాల్లో భూపరిమితి చట్టాల్ని, అటవీ ప్రాంతాల్లో ఆదివాసీ భూముల పరిరక్షణ చట్టాల్ని తెచ్చాయి. ఇప్పుడు ఆ చట్టాలను వరుసగా రద్దుచేసే పనిలో పడ్డాయి. మణిపూర్‌లోని కొండలు అటవీ భూముల మీద ఆదివాసులైన కుకీ-జోలకు సాంప్రదాయిక హక్కు ఉంది. లోయలో ఉండే నాగరీకులయిన మెయితీలకు కూడా కొండలు, అటవీ భూముల మీద హక్కు కల్పిస్తూ కొత్త చట్టం చేయడంతో అక్కడ మంటలు రాజుకున్నాయి. ఇదంతా బహిరంగ రహస్యమే. దీని వెనుక అంతకుమించిందేదో ఉందని కుకీ-జోలకు గట్టి అనుమానం. ఏడాదిన్నరగా అల్లర్లు చెలరేగుతున్నా మణిపూర్ మీద ప్రధాని కనీసం స్పందించలేదు. వారు మౌనంగా వుంటూనే పార్లమెటులో ఇంకో పని చేశారు. అంతర్జాతీయ సరిహద్దుల నుండి వంద కిలోమీటర్ల లోపు ఉన్న అటవీ భూముల్ని దేశ ప్రయోజనాలకు అవసరమైన వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాడుకునేలా చట్ట సవరణ చేశారు. ఇండియాకు ఏడు దేశాలతో అంతర్జాతీయ సరిహద్దులు ఉన్నాయి. వీటి పొడవు 15 వేల కిలోమీటర్లు. ఆ లెక్కన అటవీ భూముల సవరణ చట్టం కేటాయించిన భూముల విస్తీర్ణం దాదాపు 15 లక్షల చదరపు కిలోమీటర్లు. అంటే, 37 కోట్ల ఎకరాలు. ఇంతటి విస్తీర్ణమయిన భూమిని ఎవరి కోసం సేకరిస్తున్నారూ అనేది ఇప్పుడు చాలామందిని వేధిస్తున్న ప్రశ్న. దేశానికి వ్యూహాత్మక ప్రాజెక్టులంటే రక్షణ శాఖ ప్రాజెక్టులని ఎక్కువమంది భావిస్తారు. ఆదానీ, అంబానీలకు అవసరమైన భూముల్ని కూడ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రయోజనాలకు అవసరమైన వ్యూహాత్మక ప్రాజెక్టులుగా పరిగణించే వీలు లేకపోలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో మణిపూర్‌తో సహా అనేకం ఈ వంద కిలోమీటర్ల పరిధిలోకి వస్తాయి. అంటే వ్యూహాత్మక ప్రాజెక్టులు వస్తే ఈ రాష్ట్రాలు అంతరించిపోతాయి. దేశంలోని రేవు పట్టణాలన్నీ ఈ పరిధిలోనికే వస్తాయి. ఆ వంద కిలోమీటర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఎలాంటి అధికారాలు వుండవు. మణిపూర్ మీద ఎందుకింత ప్రత్యేక ఆసక్తి? అనేది ఎవరికయినా రావలసిన సందేహం. ఈ సందర్భంగా అనేక వాదనలు వినిపిస్తున్నాయి. మణిపూర్‌ను ఆనుకుని మయన్మార్, లావోస్, థాయిలాండ్ దేశాలున్నాయి. మెకాంగ్, రువాక్ నదులు ఇక్కడే కలుస్తాయి. ఈ మూడు దేశాల సరిహద్దులు కలిసే ప్రాంతానికి ‘గోల్డెన్ ట్రయాంగిల్’ (బంగారు త్రిభుజి) అనే పేరుంది. ఓపియం, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలకు ఇది ప్రపంచ కేంద్రం. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ సరిహద్దులు కలిసే ప్రాంతాన్ని ‘గోల్డెన్ క్రిసెంట్’ (బంగారు నెలవంక) అంటారు. అది సహజ మాదకద్రవ్యాల కేంద్రమయితే, ‘బంగారు త్రిభుజి’ సింథటిక్ మాదకద్రవ్యాల కేంద్రం. ‘యాబా’ అని పిలిచే మెథంఫెటమైన్ సింథటిక్ మాదకద్రవ్యం వాణిజ్యం ఇటీవల ఈ ప్రాంతంలో విపరీతంగా పెరిగింది. డ్రగ్స్‌తో పాటు ఆయుధాలు, కమర్షియల్ సెక్స్ రవాణాలకు ఇది ట్రాన్సిట్ పాయింట్. ప్రపంచ వాణిజ్యంలో నిజానికి ఆయుధాలకన్నా మాదకద్రవ్యాలది

# హెచ్ఎంపీవీ కలకలం

భారత్‌లో ఐదు కేసులు

బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో

వైరస్ బారిన పడ్డ ఐదుగురు శిశువులు

అందరూ నెలల వయసు చిన్నారులే!

భయపడొద్దు.. ఎలాంటి పరిస్థితినైనా

ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాం: కేంద్రం

పాత వైరస్సే.. ఆందోళన అక్కర్లేదు: వైద్యులు

ప్రతి ఆస్పత్రిలో 20 పడకలు.. సీఎం ఆదేశం




బెంగళూరు, చెన్నై, అమరావతి, హైదరాబాద్,: కొద్దిరోజులుగా చైనాను కలవరపెడుతున్న ‘హ్యూమన్ మెటాన్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ)’.. మన దేశంలోకీ అడుగుపెట్టింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారులు.. గుజరాత్‌లో ఒక శిశువు, చెన్నైలో మరో ఇద్దరు చిన్నారులు ఈ వైరస్ బారిన పడినట్టు భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ప్రకటించింది. బెంగళూరులో.. బ్రాంకోన్యుమోనియాతో బాధపడుతున్న మూడు నెలల పాపను ఆస్పత్రిలో చేర్చగా, వైద్య పరీక్షల్లో హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. అయితే, ఆ పాపకు చికిత్స చేసి, డిశ్చార్జి కూడా చేసినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అదే ఆస్పత్రిలో.. అదే సమస్యతో బాధపడుతున్న ఎనిమిది నెలల వయసున్న బాబుకు కూడా హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. ఆ బాబుకు చికిత్స చేస్తున్నామని.. ప్రస్తుతం కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. అలాగే.. రాజస్థాన్‌లోని దుంగార్పూర్‌కు చెందిన రెండు నెలల వయసున్న బాబు శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుండడంతో తల్లిదండ్రులు ఆ శిశువును అహ్మదాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. డిసెంబరు 26న ఆ బాలుడికి హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. తొలుత ఆ చిన్నారికి వెంటిలేటర్ చికిత్స అవసరమైందని.. ఇప్పుడతడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే ఈ వైరస్ గురించి అంతగా ఆందోళన చెందాల్సిన పని లేదని.. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థంగా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఐసీఎంఆర్‌తోపాటు, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ నెట్‌వర్క్ వద్ద ఉన్న తాజా సమాచారం ప్రకారం.. దేశంలో ఫ్లూ తరహా కేసులు, తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల సంఖ్య అసాధారణ స్థాయిలో ఏమీ పెరగలేదని స్పష్టం చేసింది. అయినా, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని.. సంవత్సరం పొడుగునా హెచ్ఎంపీవీ వ్యాప్తి తీరును ఐసీఎంఆర్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ పరిశీలిస్తూనే ఉంటాయని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా.. భయపడాల్సిన పని లేదని ప్రజలకు భరోసా ఇచ్చాయి. బెంగళూరులో గుర్తించినవి ఇప్పటికే దేశంలో ఉన్న పాత వైరస్ రకాలేనని.. అవి ప్రాణాంతకం కాదని, కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావ్ ప్రకటించారు. బెంగళూరులో రెండు కేసులు నమోదైన నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులతో ఆయన భేటీ అయి పరిస్థితిని సమీక్షించారు. ఆ శిశువులిద్దరి ఆరోగ్యం సాధారణంగానే ఉందని తెలిపారు. ప్రజలందరూ సాధారణ ముందుజాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ఈ వైరస్ ప్రధానంగా పిల్లలపై ప్రభావం చూపుతుందని.. సాధారణ జలుబు తరహా ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుందని, కొవిడ్-19 లాగా వ్యాపించదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైతే దీనికి సంబంధించి అసహజమైన పరిణామాలేవీ లేవు కాబట్టి.. ఈ వైరస్‌వ్యాప్తి కట్టడికి కొవిడ్ తరహా ప్రోటోకాల్స్ పాటించాల్సిన అవసరం లేదని దినేశ్ గుండూరావ్ తేల్చిచెప్పారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎనిమిది నెలల చిన్నారి కూడా మంగళవారం డిశ్చార్జ్ కానున్నట్టు ఆయన వెల్లడించారు. ఇక.. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని గుజరాత్ ఆరోగ్య మంత్రి రుషికేశ్ పటేల్ ప్రకటించారు. జనవరి 4నే దీనిపై ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించినట్టు తెలిపారు. మరోవైపు.. కేసుల సంఖ్య పెరిగినా ఎలాంటి ఇబ్బందీ లేకుండా చికిత్స చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఢిల్లీ ప్రభుత్వం దేశరాజధానిలోని ఆస్పత్రులకు సూచించింది.

### పాత వైరస్సే!

నాలుగేళ్ల క్రితం చైనాలో మొదలై ప్రపంచం మొత్తానికీ పాకి లక్షలాది ప్రాణాలు పోవడానికి కారణమైన ‘సార్స్ కొవ్ 2’ లాగా హెచ్ఎంపీవీ కొత్త వైరస్ కాదు. 2001లోనే గుర్తించిన ‘కామన్ రెస్పిరేటరీ వైరస్’ ఇది. చిన్నపిల్లల్లోనే కాదు.. రోగనిరోధక శక్తి సరిగ్గా లేకపోతే అన్ని వయసులవారిలో ఎగువ, దిగువ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. ఈ వైరస్ సోకితే.. జలుబులాంటి లక్షణాలు కనపడతాయి. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో చలికాలంలో హెచ్ఎంపీవీ ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతుంటాయి. ఉదాహరణకు 2023లో ఆస్ట్రేలియాలో వారం వ్యవధిలోనే 1100కు పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే చైనాలో కూడా చలి ఎక్కువగా ఉన్న ఉత్తరాది ప్రాంతాల్లో హెచ్ఎంపీవీ కేసులు పెరిగాయి. కరోనా సృష్టించిన విలయం నేపథ్యంలో.. చైనాలో హెచ్ఎంపీవీ కేసులు పెరుగుతున్నాయన్న వార్త ప్రపంచం మొత్తాన్నీ భయంలోకి నెట్టింది. ఇప్పటికే సీజనల్ వ్యాధిగా మారినందున.. హెర్డ్ ఇమ్యూనిటీ వచ్చేసి ఉంటుందని, ఇది కరోనాలాగా మహమ్మారిగా(పాండెమిక్) మారే ముప్పు లేదని వైద్యులు చెబుతున్నారు.

### తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలు

**తుమ్మేటప్పుడు, దగ్గేటప్పుడు నోటికి అడ్డంగా చేతి రుమాలు లేదా టిష్యూ పేపర్ పెట్టుకోవాలి.**

చేతులను తరచుగా సబ్బు, నీరు లేదా ఆల్కహాల్ బేస్డ్ శానిటైజర్‌తో 20 సెకన్లు శుభ్రం చేసుకోవాలి. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడేవారు.. రద్దీప్రదేశాలకు వెళ్లకూడదు. ఒకవేళ బయటకు వెళ్లాల్సివస్తే నాణ్యమైన మాస్క్ ధరించాలి. వైరస్ సోకినవారు సైతం మాస్క్ ధరించి ఉండాలి. ఇతరులకు దూరంగా ఉండాలి (సెల్ఫ్ ఐసోలేషన్). పౌష్టికాహారం తీసుకోవాలి. మంచినీళ్లు ఎక్కువగా తాగుతుండాలి. మనం ఉండే చోట గాలి, వెలుతురు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. కరచాలనాలు చేసుకోవడం ఆపేయాలి. ఒకరు వాడిన రుమాలు మరొకరు వాడకూడదు. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడేవారికి మరీ దగ్గరగా మెలగకూడదు. చేతులతో ముఖాన్ని కళ్లు-ముక్కు-నోటి భాగాలను పదేపదే తాకకుండా ఉండాలి.

### వ్యాప్తి ఇలా...

ఈ వైరస్ సోకినవారు తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా, ఆ తుంపర్లు పడిన ప్రాంతాలను/వస్తువులను ఇతరులు తాకడం వల్ల, వైరస్ బారిన పడ్డవారితో సన్నిహితంగా మెలగడం వల్ల.. ఇతరులకు సోకుతుంది. వైరస్ ఇన్‌క్యుబేషన్ పీరియడ్.. అంటే, అది శరీరంలో ప్రవేశించినప్పటి నుంచి లక్షణాలు కనిపించడానికి పట్టే సమయం.. 3 నుంచి 6 రోజులు. నవజాత శిశువులు, ఐదేళ్లలోపు పిల్లలు, ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే వృద్ధులు, హెచ్ఐవీ వంటివాటితో బాధపడేవారు, అవయవాల మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకుని రోగనిరోధకశక్తిని అణచివేసే మందులు వాడుతున్నవారు ఈ వైరస్ బారిన పడే ముప్పు ఎక్కువ.

### ఇవీ లక్షణాలు

సాధారణంగా మనకు జలుబు చేసినప్పుడు ఎలాంటి లక్షణాలు ఉంటాయో.. హెచ్ఎంపీవీ సోకినప్పుడు కూడా అవే లక్షణాలు కనిపిస్తాయి. జలుబు, దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు రెండు నుంచి ఐదు రోజులపాటు ఉండి, ఆ తర్వాత తగ్గిపోతాయి. అయితే.. రోగనిరోధక శక్తి బలంగా లేని పసివారికి, వృద్ధులకు ఈ వైరస్ సోకితే వారు న్యూమోనియా, బ్రాంకైటిస్ బారిన పడే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలంలో వచ్చే చాలారకాల సీజనల్ ఇన్ఫెక్షన్ల వంటిదే కాబట్టి దీని విషయంలో కూడా సాధారణ ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే సరిపోతుందని వారు పేర్కొంటున్నారు. “హెచ్ఎంపీవీ ఏమీ కొత్త వైరస్ కాదు. ఇది మనదేశంలో ఉన్న పాత వైరస్సే. ఏటా కొంత మంది దీనిబారిన పడతారు. కాబట్టి ఆందోళన చెందాల్సిన పని లేదు. ప్రజలందరూ సాధారణ ముందుజాగ్రత్తచర్యలు పాటిస్తే చాలు. ఈ వైరస్ వ్యాప్తి కట్టడికి కొవిడ్ తరహా ప్రోటోకాల్స్ అవసరం లేదు”

# ఐదేళ్లలో రూ.370 కోట్లకు కుచ్చుటోపీ!

**కడప వ్యాపారుల సిండికేట్ నయా దందా**

**బెరైటీస్ సరఫరాలో గోల్‌మాల్**

**సీ గ్రేడ్ కొని బీ గ్రేడ్‌గా అమ్మకం**

**ఎండీసీ నుంచి టన్ను రూ.2 వేల చొప్పున కొనుగోలు**

**ప్రాసెస్ చేసి 12 వేలకు అమ్మకం**

**టన్నుపై రూ.5,426 మేర దోపిడీ**

**జగన్ పాలనలో దర్జాగా దగా**

**కార్పొరేషన్ అధికారులూ కుమ్మక్కు**

**తెర వెనుక కడప వైసీపీ నేత పాత్ర**

కడప జిల్లాకు చెందిన కొందరు వైసీపీ నేతలు ఏపీఎండీసీకి కోట్లాది రూపాయలు ఎగవేసిన సంగతి తెలిసిందే. అలాగే అదే జిల్లాకు చెందిన కొందరు వ్యాపారులు కేంద్ర సంస్థ ఓఎన్‌జీసీని రూ.370 కోట్ల మేర మోసం చేశారు. ఏపీఎండీసీ నుంచి తక్కువ నాణ్యత గల బెరైటీస్ ను కొనుగోలు చేసి ఎక్కువ గ్రేడ్ పేరిట అత్యధిక ధరకు ఓఎన్‌జీసీకి అంటగడుతున్న వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. జగన్ ప్రభుత్వంలో బెరైటీస్ సిండికేట్ వ్యాపారులు అడ్డగోలుగా దోచుకున్నారు. కొందరు ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ(ఏపీఎండీసీ)ను మోసం చేసి బెరైటీస్ తీసుకెళ్తే.. మరి కొందరు ఏకంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ)కే కుచ్చుటోపీ పెట్టారు. గత ఐదేళ్ల వ్యవధిలో రూ.370 కోట్ల మేర ఓఎన్‌జీసీని మోసం చేశారు. ఇది ప్రాథమిక అంచనానే. ఈ ఉదంతంపై సమగ్ర విచారణ చేస్తే ఆ విలువ రెట్టింపయ్యే అవకాశముందని సీనియర్ అధికారులు చెబుతున్నారు. తక్కువ నాణ్యత ఉన్న సీడీడబ్ల్యూ గ్రేడ్‌ను ఏపీఎండీసీ దగ్గర కొని, బీ గ్రేడ్ పౌడర్ పేరిట ఓఎన్‌జీసీకి సరఫరా చేశారు. కడప జిల్లాకు చెందిన ఓ సిండికేట్ మోసానికి ఓఎన్‌జీసీలోని కొందరు పెద్ద అధికారులు కూడా సహకరించారు.ఇంటిదొంగల అండతో కేంద్ర సంస్థకు తీవ్ర నష్టం చేకూర్చారు. కార్పొరేషన్ భద్రతా ప్రమాణాలను ప్రమాదంలో పడేశారు. ఏపీఎండీసీకి కూడా ఆర్థికంగా నష్టం చేకూర్చారు. ఏపీఎండీసీలోని కొన్ని కీలక ఫైళ్లను పరిశీలించినప్పుడు కేంద్ర సంస్థకు సరఫరా చేసిన బెరైటీస్ వివరాలేవీ కనిపించకపోవడంతో ఈ దోపిడీ గుట్టు రట్టయింది.

### నయా దోపిడీ

సాధారణంగా బీ గ్రేడ్ ముగ్గురాయి టన్ను రూ.13,067 రూపాయలు ఉంటుంది. అయితే కొందరు కడప వ్యాపారులు తాము రూ.11,926కే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి చెప్పారు. అంటే... మార్కెట్ రేటుతో పోలిస్తే తాము రూ.1,141 నష్టాన్ని భరించి సరఫరా చేస్తామని నివేదించారు. వాస్తవానికి బీ గ్రేడ్ బైరటీస్ టన్ను ధర రూ.7,800 ఉంటుంది. రవాణా, ప్రాసెసింగ్, ప్యాకింగ్, ఇత ర బెనిఫిసియేషన్ చార్జీలతో కలిపి రూ.13,067 అవుతుందని ఎండీసీ లెక్కలు చెబుతున్నాయి. కానీ వ్యాపారులు మార్కెట్ రేటు కంటే తక్కువకే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి ఆఫర్ ఇచ్చాయి. ఇలా గత ఐదేళ్లుగా ముగ్గురాయి పౌడర్‌ను సరఫరా చేస్తున్నాయి. ఏ వ్యాపారి అయినా తన కు పది రూపాయలు లాభం వచ్చేలా వ్యాపారం చేస్తాడు. మార్కెట్ రేటు కంటే కాస్త ఎక్కువ లేదా దానికి సమానమైన ధరకు సరుకును అమ్మాలని కోరుకుంటారు. అంతేకానీ నష్టం వచ్చేలా ఎవరూ వ్యాపారం చేయరు. ఎండీఎల్ లైసెన్స్ కలిగి వ్యాపారుల అవతారం ఎత్తిన వైసీపీ నేతలు కొందరు మోసం, నయవంచన, దగాతో వ్యాపారాన్ని చేస్తున్నారు. వాస్తవానికి ఓ వైసీపీ నేత కనుసన్నల్లోని ఈ సిండికేట్ ఓఎన్‌జీసీకి సరఫరా చేసేది బీ గ్రేడ్ 4.10 కాదు. సీడీడబ్ల్యూ గ్రేడ్ (3.7 -3.6 )పౌడర్‌నే సరఫరా చేస్తున్నారు. ఇది ముగ్గురాయిలో అతి తక్కువ నాణ్యత కలిగినది. బ్లోఅవుట్ ఆపరేషన్స్‌కు పెద్దగా వినియోగించరు. బెరైటీస్ ను ప్రాసెస్ చేసే క్రమంలో వచ్చే వేస్టేజీని కూడా ఇందులోనే కలిపేస్తారు. దీని విలువ టన్నుకు 2 వేల రూపాయల లోపే ఉంటుంది. వ్యాపారులు ఎండీసీతో పాటు మిల్లుల నుంచి నాసిరకం ముగ్గురాయిని కొనుగోలు చేసి ప్రాసెస్ చేసి ఓఎన్‌జీసీకి సరఫరా చేస్తున్నారు. ఇందుకు వీరికి అవుతున్న మొత్తం ఖర్చు 5,500 రూపాయలు. ఇందులోనే రవాణా, లోడింగ్, ప్యాకింగ్, ప్రాసెసింగ్ వంటి ఖర్చులు ఉన్నాయి. అంటే.. బీ గ్రేడ్ పేరిట ఓఎన్‌జీసీకి సీడీడబ్ల్యూ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేయడం వల్ల వ్యాపారులకు టన్నుకు రూ.5,426 మిగులుతోంది.ఏటా 1.20 లక్షల టన్నుల మేర ఓఎన్‌జీసీకి ముగ్గురాయిని సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు ఏటా 69.55 కోట్ల రూపాయలు ఓఎన్‌జీసీ నుంచి అదనంగా బిల్లులు పొందుతున్నారు. ఇలా గత ఐదేళ్ల కాలంలో రూ.347.76 కోట్ల మేర ఓఎన్‌జీసీ నుంచి అప్పనంగా దోచుకున్నారు. ఓఎన్‌జీసీలోని కొందరు పెద్దలు ఇక్కడి వ్యాపారులతో కుమ్మ క్కై సీడీడబ్ల్యూ గ్రేడ్‌ను బీ గ్రేడ్‌గా నమోదు చేయించి పౌడర్‌ను తీసుకుంటున్నట్లుగా వెలుగుచూసింది. వ్యాపారులు ఏ కంపెనీకైనా బీ గ్రేడ్ బెరైటీసను పౌడర్ రూపంలో సరఫరా చేసి ఉంటే అది ఏపీఎండీసీలో రికార్డు అవుతుంది. కానీ గత ఐదేళ్ల కాలంలో ఓఎన్‌జీసీకి బీ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేసినట్లుగా ఒక్క రికార్డు కూడా అందుబాటులో లేదు.





### తెరవెనుక కడప నేత

ఈ సిండికేట్‌లో కడప జిల్లాకు చెందిన ఓ వైసీపీ నేత కంపెనీ ఉంది. గతంలో మంగంపేటలోని ఎండీ సీ స్టాక్‌పాయింట్ల నుంచి సీడీడబ్ల్యూ ముగ్గురాయి పేరిట 2 లక్షల టన్నుల ఏ గ్రేడ్ సరుకును ఎత్తుకెళ్లిపోయారు. ఇది విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయినా నా టి సీఎం జగన్ అస్మదీయుడు అనే కారణంతో ఏ చర్యలు తీసుకోకుండా వదిలేసింది. ఆయన నేతృత్వంలోని కంపెనీ కొందరు వ్యాపారులతో సిండికేట్ చేయించి కేంద్ర సంస్థనే బురిడీ కొట్టిస్తోంది. కేంద్ర సంస్థ ఈ మోసాన్ని ఇప్పటికైనా కనిపెట్టాల్సి ఉంది.

### బెరైటీస్‌ను ఎందుకు వాడుతారంటే..

దేశంలో ఆయిల్ ఇండియా కార్పొరేషన్(ఓఐఎల్), ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ)లు భారీగా బెరైటీసను వాడుతున్నా యి. ఆయిల్ బావుల నుంచి ఇంధనం తవ్వి తీసే క్రమంలో భూ ఉత్పాతాన్ని తగ్గించడానికి, భారీ విస్ఫోటనాలు నిరోధించేందుకు బి గ్రేడ్ ముగ్గురాయి(బెరైటీస్ 4.10 ఎస్‌జీ)ని వాడుతారు. చక్కటి కూలంట్‌గా ఈ పౌడర్ పనిచేస్తుంది. అందుకే 4.10 బెరైటీస్ పౌడర్‌కు విలువ ఎక్కువ. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి డిమాండ్ ఉంది. అంతర్జాతీయ కంపెనీలు ఏ గ్రేడ్ 4.2, బీ గ్రేడ్ 4.10ను కొనుగోలు చేస్తాయి. దేశీయంగా ఓఐఎల్, ఓఎన్‌జీసీలకు కడప జిల్లా నుంచి కొందరు వ్యాపారులు బీ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేస్తున్నారు. మార్కెట్లో బీ గ్రేడ్ బెరైటీస్ టన్ను ధర రూ.13,067. కానీ వ్యాపారులు రూ.11,926కే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి ఆఫర్ చేశారు. అంటే.. మార్కెట్ రేటు కంటే రూ.1,141 నష్టానికి..! ఇక్కడే అసలు కిటుకు ఉంది. ఏపీఎండీసీ నుంచి వ్యాపారులు తక్కువ నాణ్యత గల బెరైటీస్‌ను టన్ను రూ.2 వేలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. దీన్ని ప్రాసెస్ చేసి పౌడర్‌గా మార్చి ఓఎన్‌జీసీకి సరఫరా చేస్తున్నారు. ప్రాసెసతో పాటు రవాణా, లోడింగ్, ప్యాకింగ్ వంటి ఖర్చులన్నీ కలిపి టన్నుకు రూ.5,500 ఖర్చు అవుతుంది. బీ గ్రేడ్ పేరిట సీడీడబ్ల్యూ గ్రేడ్ బెరైటీస్‌ను సరఫరా చేయడం వల్ల టన్నుకు రూ.5,426 మిగులుతోంది. జగన్ హయాం నుంచి గత ఐదేళ్లుగా ఈ దందా సాగుతోంది. ఏటా 1.20 లక్షల టన్నుల మేర ఓఎన్‌జీసీకి బెరైటీస్ ను సరఫరా చేస్తున్నారు. ఓఎన్‌జీసీ నుంచి అదనంగా బిల్లులు పొందుతున్నారు. కార్పొరేషన్‌లోని కొందరు పెద్దలు వ్యాపారులతో కుమ్మక్కయ్యారు. ఈ వ్యవహారంలో కడప జిల్లాకు చెందిన ఓ వైసీపీ నేత పాత్ర ఉన్నట్టు తెలుస్తోంది.

# జడిపిస్తున్న మరోవైరస్



మానవులలో వైరస్ వ్యాధులు నియోలిథిక్ కాలం నుంచీ ఉన్నాయి. 12 వేల ఏండ్ల క్రితమే వైరస్‌లు మానవుల్లో వ్యాధిని కలిగించాయి. మనిషి పరిణామ క్రమంలో సంఘజీవిగా మారినప్పటి నుంచీ వైరస్ వ్యాధులు వ్యాప్తి చెందడం మొదలయింది. స్మాల్‌పాక్స్. మీజిల్స్ అతిప్రాచీనమైన వైరస్ వ్యాధులు.నాన్నా పులి కథ అందరికీ తెలుసు! కానీ ఇప్పుడు అందరం నాన్నా.. వైరస్ కథ చూస్తున్నాం! ప్రపంచంలో ఏదో మూల ఏదో ఒక వైరస్ వ్యాప్తి ఎక్కువ అవగానే మరో ప్రళయం రాబోతుందనే స్థాయిలో సోషల్ మీడియా ప్రచారం చేస్తున్నది. ముందుగా వైరస్ పుట్టుపూర్వోత్తరాల గురించి తెలుసుకుందాం.వైరస్‌లు కొన్ని వేల సంవత్సరాల క్రితమే ఆవిర్భవించాయి. ఇవన్నీ వ్యాధి కారకాలే. అవి మొక్కల్లో, జంతువుల్లో, మానవుల్లో వ్యాధులను కలిగిస్తుంటాయి. కొన్ని వైరస్‌లు బాక్టీరియాలపైనా దాడి చేస్తాయి. అతిథేయి లేకుండా వైరస్ ప్రత్యుత్పత్తి కొనసాగించలేదు. వైరస్‌ను నిర్జీవజీవిగా వర్ణిస్తారు. దానికి జీవుల లక్షణాలు, నిర్జీవుల లక్షణాలు రెండూ ఉంటాయి. అతిథేయి దేహంలో జీవిగా, బయట నిర్జీవిగా మనుగడ సాగిస్తుంది.మానవులలో వైరస్ వ్యాధులు నియోలిథిక్ కాలం నుంచీ ఉన్నాయి. 12 వేల ఏండ్ల క్రితమే వైరస్‌లు మానవుల్లో వ్యాధిని కలిగించాయి. మనిషి పరిణామ క్రమంలో సంఘజీవిగా మారినప్పటి నుంచీ వైరస్ వ్యాధులు వ్యాప్తి చెందడం మొదలయింది. స్మాల్‌పాక్స్. మీజిల్స్ అతిప్రాచీనమైన వైరస్ వ్యాధులు. మనుషుల్లో వ్యాధి కారక వైరస్‌లు.. మొదట జంతువుల్లో లేదా పక్షులలో వ్యాధిని కలిగించే వైరస్‌లు (జునోటిక్/ ఏవియన్ వైరస్). 15వ శతాబ్దంలో ఇన్‌ఫ్లుయెంజా, ఫ్లూ వ్యాధులు లక్షలాదిమంది మరణాలకు కారణమయ్యాయి. ఇవే వ్యాధులు 17వ శతాబ్దంలోనూ విస్తృతంగా వ్యాప్తి చెందా యి. 18వ శతాబ్దంలో స్మాల్‌పాక్స్ వైరస్ ప్రపంచవ్యాప్తంగా విలయానికి కారణమైంది. 19వ శతాబ్దంలో వాక్సిన్స్ కనుగొన్న తరువాత స్మాల్‌పాక్స్‌ను అరికట్టగలిగాం. పోలియో, మీజిల్స్, ముంప్స్, రుబెల్లా వంటి వాటి వ్యాప్తిని నివారించగలిగాం. కానీ, కొత్త వైరస్‌లు పుట్టుకొస్తూ మానవాళికి కొత్త సవాళ్లను విసురుతూనే ఉన్నాయి.మానవ అభివృద్ధి జరిగిన కొద్దీ జీవన విధానంలో మార్పులు వస్తూ ఉన్నాయి. జనాభా పెరుగుదల, వాతావరణ మార్పులు, విస్తృత రవాణా సదుపాయాల వంటివి కొత్త వైరస్‌ల ఆవిర్భావం, వ్యాప్తికి కారణం అవుతున్నాయి. మానవాళి ప్రధానంగా జునోటిక్ వైరస్‌లు, ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌లు, అర్బోరి వైరస్‌ల (కీటకాల నుంచి సంక్రమిస్తుంది) వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నది. 20, 21 శతాబ్దంలో ఈ వైరస్‌ల నుంచి అనేక ప్రమాదాలు ఎదుర్కొన్నాం. ఫ్లూను కలగజేసే ఇన్‌ఫ్లుయెంజాను ఉదాహరణగా తీసుకుంటే, 1899లో 2.5 లక్షల మరణాలు, 1918లో స్పానిష్ ఫ్లూగా రూపాంతరం చెంది 5 కోట్ల మరణాలు, 1950లో ఆసియన్ ఫ్లూగా 10 లక్షల మరణాలు, 2009లో స్వైన్ ఫ్లూ రూపంలో అనేక మరణాలకు కారణమైంది. అలాగే, ఎల్లో ఫీవర్ వైరస్ ప్రతి దశాబ్దంలోనూ విజృంభిస్తున్నది. 19వ శతాబ్దం మొదట్లో పుట్టుకొచ్చిన హెపటైటిస్ వైరస్ ఇప్పటికీ వ్యాధులను కలిగిస్తూనే ఉన్నది. ఇలా కొన్ని వేల సంవత్సరాలుగా వైరస్‌తో మానవుడు పోరు సలుపుతూనే ఉన్నాడు.ప్రపంచం ప్రస్తుతం జంతువుల నుంచి మానవులకు వ్యాప్తి చెందే శ్వాసకోశ వ్యాధికారక వైరస్‌ల నుంచి పెను ప్రమాదం ఎదుర్కొంటున్నది. అతి తీవ్ర శ్వాసకోశ వ్యాధులు (సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్) మానవులకు చాలా ప్రమాదకరంగా ఉంటున్నాయి. గతంలో వచ్చిన 'సార్స్','మెర్స్'తో పాటు 2019 లో వచ్చిన కొవిడ్-19 ప్రపంచాన్ని చిన్నాభిన్నం చేసింది. కోట్లాదిమంది మృతికి కారణమైంది. ఈ వైరస్ ప్రభావం నుంచి ప్రపంచం ఇప్పుడిపుడే కోలుకుంటున్నది.ప్రస్తుత కాలంలో ఏ కొత్త వైరస్ పేరు విన్నా మానవాళి ఆందోళనకు గురి అవుతున్నది. ఇప్పుడు చైనాలో మరో వైరస్ హ్యూమన్ మెటాన్యూమోనిక్ వైరస్ (హెచ్‌ఎంపీవీ) కేసులు పెరగ్గానే ప్రపంచంలో అలజడి మొదలయింది. కానీ ఇది చాలా పాత వైరస్. 2001 లోనే దీనిని డచ్ శాస్త్రవేత్తలు గుర్తించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రపంచంలో అనేక దేశాలలో ఈ వైరస్ సోకినప్పటికీ మరణాలు ఎక్కువగా లేవు. ఎండమిక్ గానే ఉంది. ప్రస్తుతం కూడా అదే స్థాయిలో ఉంది.భారతదేశంలో కూడా వేర్వేరు ప్రాంతాల్లో హెచ్‌ఎంపీవీ వ్యాప్తిని 2008 నుంచి 2023 వరకు గమనించారు. అయితే, ఇక్కడ కూడా భారీ నష్టాన్ని ఏమీ కలిగించలేదు. ప్రధానంగా ఐదేండ్లలోపు పిల్లలు, వయోధికులు, ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారిలో, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, శ్వాస సంబంధ వ్యాధులు ఉన్నవారిలో ఈ వైరస్ ప్రభావం ఎక్కువ. మిగిలిన వారిలో కేవలం జలుబు వంటి లక్షణాలు కనిపిస్తాయి.ఈ వైరస్ యొక్క వ్యాధి లక్షణాలు, చికిత్స, నివారణ గురించి జనబాహుళ్యంలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా కొత్త వైరస్‌లు పుట్టుకొస్తూనే ఉంటాయి. మ్యుటేషన్స్, జెనెటిక్ షిఫ్ట్, స్పీసిస్ జంప్ వల్ల ఇలా జరుగుతుంది. ప్రతీ కొత్త వైరస్ ప్రమాదభరితం కాదు. కాకపోతే, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఆందోళన అసలే అవసరం లేదు. సోషల్ మీడియా పుకార్లతో 'నాన్నా! వైరస్' స్థితికి రావద్దు.


## ఓయో రూమ్స్ బుకింగ్ పాలసీలో ఆ సంస్థ తెచ్చిన మార్పులేంటి ?

**జంటలు తమ రిలేషన్‌కు ఆధారాలు ఇవ్వాలని ఎందుకు చెప్పింది?**

**ఓయో సరికొత్త చెక్-ఇన్ పాలసీని తీసుకొచ్చింది**

**హోటల్ బుకింగ్ సంస్థ ఓయో తన భాగస్వామ్య హోటళ్ల కోసం సరికొత్త చెక్-ఇన్ పాలసీని తీసుకొచ్చింది.**

ఈ పాలసీ ప్రకారం ఆన్‌లైన్‌లో ఓయో రూమ్ బుక్ చేసుకోవాలనుకునే జంటలు బుకింగ్ సమయంలోనూ, చెక్-ఇన్ వేళ తమ మధ్య రిలేషన్‌కు సంబంధించిన గుర్తింపు పత్రాలను చూపించాలని పేర్కొంది.తమ హోటళ్లలోకి పెళ్లి కానీ జంటలను అనుమతించాలా, లేదా అనే నిర్ణయాన్ని తీసుకునే స్వేచ్ఛను ఓయో తన పార్ట్‌నర్ హోటళ్లకే వదిలేసింది. అంటే, పెళ్లి కానీ జంటల బుకింగ్స్‌పై ఆ హోటళ్లే ఇక నుంచి నిర్ణయం తీసుకోనున్నాయి.గతంలోని ఓయో పాలసీ ప్రకారం, పెళ్లి కానీ జంటలకు హోటల్ గదులను తిరస్కరించే అనుమతి పార్ట్‌నర్ హోటళ్లకు లేదు. ఇప్పుడు ఈ కొత్త పాలసీ ప్రకారం, పెళ్లి కాని జంటలకు గదులు ఇవ్వడాన్ని ఓయో హోటళ్లు తిరస్కరించవచ్చు.ఈ కొత్త మార్గదర్శకాలు తొలుత ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఓయో పార్ట్‌నర్ హోటళ్లకు వర్తిస్తాయి. ఇక్కడ వచ్చే స్పందనను బట్టి ఇతర నగరాలకు కూడా ఈ నిబంధనలను విస్తరిస్తామని ఓయో ప్రకటించింది.బీబీసీ న్యూస్ తెలుగు వాట్సాప్ చానల్‌లో చేరడానికి ఇక్కడ క్లిక్ చేయండి.తాజా పాలసీ ప్రకారం, ఓయో వెబ్‌సైట్‌లోని మీరట్ నగరానికి చెందిన పలు హోటల్ గదుల బుకింగ్‌ను చెక్ చేయగా.. పెళ్లి కాని జంటలకు అనుమతి లేదనే విషయం వాటి నిబంధనల జాబితాలో కనిపించింది.ఈ నేపథ్యంలో అసలు ఓయో హోటల్ రూమ్ బుక్ చేసుకునేటప్పుడు ఎలాంటి షరతులు ఉంటాయి? ఓయో నిర్ణయంపై ఎవరేమంటున్నారు?ఓయో తన వెబ్‌సైట్‌లో పేర్కొన్న చెక్-ఇన్ పాలసీ వివరాల ప్రకారం.ప్రైమరీ గెస్ట్ వయసు హోటల్‌లోకి చెక్-ఇన్ అయ్యే సమయంలో కనీసం 18 ఏళ్లు ఉండాలి. చెక్-ఇన్ సమయంలో హోటల్ గదిని బుక్ చేసుకున్న వారు ప్రస్తుతం చెల్లుబాటయ్యే ఫొటో గుర్తింపును తప్పనిసరిగా చూపించాలి.ప్రభుత్వ నిబంధనల మేరకు హోటల్‌లో ఉండాలనుకునే 18 ఏళ్లు పైబడిన ప్రతి వ్యక్తి చెల్లుబాటయ్యే ఫోటో ఐడీ చూపించాలి. ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ కార్డు, పాస్‌పోర్టులను మాత్రమే గుర్తింపు ధ్రువీకరణ పత్రాలుగా స్వీకరిస్తారు.పాన్ కార్డుపైన అడ్రస్ ఉండదు కాబట్టి ఈ కార్డును అంగీకరించరు. చెక్-ఇన్ సమయంలో ఒరిజినల్ ఐడీ మాత్రమే ఉండాలి.హోటల్‌కు చేరుకున్న తర్వాత, ఏదైనా సమస్య వస్తే, ఓయోను కాంటాక్ట్ చేయొచ్చు.ప్రకృతి విపత్తులు, ఉగ్రవాద దాడులు, ఏదైనా బలవంతపు చర్య వల్ల ఓయో హోటళ్లలో గదులు అందుబాటులో లేనప్పుడు, ముందుగా బుక్ చేసుకున్న వారికి బుకింగ్ మొత్తాన్ని రీఫండ్ చేయరు.హోటల్ గదులను ఎప్పుడు తిరస్కరిస్తుంటారు?కొన్ని హోటళ్లు పెళ్లి కానీ జంటల బుకింగ్స్‌ను అంగీకరించవని ఓయో తన గెస్ట్ పాలసీలో పేర్కొంది. అలాగే, ఐడీ ప్రూఫ్ లేకపోయినా బుకింగ్స్‌ను తిరస్కరిస్తాయంది. బుకింగ్‌కు ముందే ఈ సమాచారం గెస్ట్‌కు తెలిసేలా ఉంటుందని పేర్కొంది.చట్టబద్ధమైన ప్రభుత్వ ఐడీ చూపించలేనప్పుడు, తోడు లేకుండా మైనర్లు వచ్చినప్పుడు, చెకిన్ సమయంలో గెస్ట్‌ల ప్రవర్తన హోటల్ సిబ్బందికి అనుమానాస్పదంగా అనిపించినప్పుడు వారి చెక్-ఇన్‌ను తిరస్కరించే అధికారం హోటల్‌కు ఉంటుందని తెలిపింది.




**'ఓయో నిర్ణయం స్వాగతించదగినది'**

"ఓయో ప్రస్తుతం తీసుకున్న నిర్ణయం స్వాగతించదగినది. ఈ నిర్ణయం ఓయో గౌరవాన్ని పెంచుతుంది." అని విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రమణ అన్నారు.' హోటళ్ల గెస్ట్ పాలసీల్లో చిన్న చిన్న మార్పులే ఉంటాయి. కానీ, అందరూ కూడా ఆధార్‌ను తప్పనిసరిగా తీసుకుంటారు. వయసును పరిగణనలోకి తీసుకుని బుకింగ్స్‌కు, చెక్-ఇన్‌లకు అనుమతిస్తుంటారు. అయితే, జంటలు కచ్చితంగా మ్యారేజ్ సర్టిఫికేట్ తీసుకురావాలి అంటే సమస్యలు వస్తాయి. ఎందుకంటే ఇండియాలో చాలా మంది మ్యారేజ్ సర్టిఫికేట్ తీసుకోరు. ఆధార్‌లో కూడా ఆడపిల్లలు వారి ఇంటిపేరును మార్చుకోవడం లేదు. ఆ సమయంలో సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఫోన్‌లో పెళ్లి ఫోటో కానీ, సర్టిఫికెట్ కానీ పట్టుకుని వెళితే మంచిది. " అని రమణ సూచించారు.' అంతకుముందు అందరికీ అనుమతి ఉండేది కాబట్టి, హోటల్ వాళ్లకి అడిగేందుకు ఎలాంటి హక్కు ఉండేది కాదు. కానీ, ఇంతకుముందులా ఫ్రీడం సొసైటీ లేదనే మెసేజ్‌ను ప్రస్తుతం ఓయో అందించింది. రిసెప్షన్‌లో హోటల్ వాళ్లకు అడిగే హక్కు ఉంటుంది. అదే సమయంలో, గెస్ట్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి. ఓయో రూమ్ అనగానే ఫ్యామిలీల్లో ఉన్న ప్రతికూల అభిప్రాయాన్ని పోగొట్టేందుకే ప్రస్తుతం ఈ నిర్ణయం తీసుకుందని భావిస్తున్నా" అని రమణ చెప్పారు.' ఆస్పత్రికి లేదా ఇంటర్వ్యూలకు ఊర్ల నుంచి వచ్చే వాళ్లు పెద్ద హోటల్‌కు వెళ్లే స్తోమత లేక, చిన్న హోటల్స్ బుక్ చేసుకుంటుంటారు. ఆ సమయంలో, ఒక్కోసారి వారు జంటలైనప్పటికీ, వాటిని రుజువు చేసే సర్టిఫికేట్లు తీసుకురాకపోవచ్చు. అప్పుడు, హోటల్ రూమ్ ఇవ్వకపోతే ఇబ్బందే కదా" అని ఒక కస్టమర్ ఆవేదన చెందారు.

**'చెకిన్ గైడ్‌లైన్స్ మేరకే వసతి కల్పిస్తాం'**

" ఓయో హోటళ్లు అంటే కపుల్స్‌కు మాత్రమే అని ముద్ర పడింది. కానీ, మా దగ్గర కూడా చెక్-ఇన్ గైడ్‌లైన్స్ ఉంటాయి. దాని ఆధారంగానే వసతి కల్పిస్తాం. ఓయో హోటళ్లు స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్ నిబంధనల ప్రకారమే నడుచుకుంటాయి. విదేశాల నుంచి వచ్చే వారి దగ్గర సీ-ఫామ్‌ను తీసుకుని, పోలీసు స్టేషన్‌కు అందిస్తాం.ఓయో సామాన్య ప్రజలతో పాటు, కార్పొరేట్లకు కూడా వసతి సౌకర్యం కల్పించే ప్లాట్‌ఫామ్. ఇది వచ్చిన తర్వాత, తక్కువ ధరకే, మెరుగైన సౌకర్యాలు అన్ని వర్గాల వారికి అందుతున్నాయి. ఎవరేమనుకున్నా, ఎవరికీ ఇబ్బంది కలగకుండా అందరికీ వసతి సదుపాయం అందించడమే ఓయో ధ్యేయం. " అని ఓయోలో పనిచేసే ఓ ఉద్యోగి చెప్పారు."హోటల్స్ బుకింగ్ సమయంలోనే చెకిన్-చెకవుట్ సమయాలను కస్టమర్లకు తెలియజేస్తాం. అలాగే, సాధారణంగా పెళ్లి అయిన వారికే రూమ్‌లను బుక్ చేస్తుంటాం. మ్యారేజ్ సర్టిఫికేట్ చూపించాలి. ఒకవేళ అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి ఏదైనా ట్రిప్‌కు వెళ్తున్నప్పుడు, అబ్బాయిలు, అమ్మాయిలు వేరువేరు గదులు బుక్ చేసుకోవాలని సూచిస్తుంటాం." అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ ట్రావెల్ బుకింగ్ ఏజెంట్ చెప్పారు."ఒకప్పుడు హోటల్‌లో గదులు బుక్ చేసేటప్పుడు ఎవరిదైనా ఒకరి ఆధార్ కార్డు తీసుకునే వాళ్లు. కానీ, ఇప్పుడు అందరిదీ లేదా కనీసం ఇద్దరి ఆధార్ కార్డులు సమర్పించాలని అడుగుతున్నారు. సాధారణంగా తెలంగాణలో హోటళ్లు ఆలయాలకు దగ్గర్లో ఉంటాయి కనుక, పెళ్లయిన జంటలకు మాత్రమే అనుమతిస్తుంటారు. ఎక్కడా కూడా కస్టమర్లకు ఉండే హక్కుల గురించి నిర్వచించలేదు. అన్ని హోటళ్లకు దాదాపు ఒకే రకమైన పాలసీలు ఉంటాయి." అని ట్రావెల్ బుకింగ్ ఏజెంట్ తెలిపారు.

## అండ దానం: మహిళల ఎగ్ డొనేషన్‌కు భారత్‌లో నిబంధనలు ఏంటి, ఎవరు చేయవచ్చు, ఎవరు అనర్హులు?



వారణాసిలో ఓ టీనేజ్ అమ్మాయి, తన అమ్మమ్మ వాళ్ల ఇంటిపక్కనుండే ఓ మహిళ మాటలు విని, తల్లి అయ్యేందుకు అవసరమయ్యే అండాలను దానం చేసింది. అది కూడా కేవలం 15 వేల రూపాయలకే. అప్పటికి ఆమెకు 15 ఏళ్లు కూడా లేవు. అలా వచ్చిన డబ్బుతో స్మార్ట్‌ఫోన్ కొనుక్కోవాలన్నది ఆమె ఆశ. అలా ఆలోచించింది ఆమె ఒక్కతే కాదు."భారత్‌లో ప్రతి ఏడాది వారికి తెలియకుండానే వేలాది అండాలను బాలికలు, మహిళల శరీరాల్లోంచి బయటకు తీస్తున్నారు" అని బ్లూమ్‌బర్గ్ తాజాగా విడుదల చేసిన 'ది ఎగ్ ఏ స్టోరీ ఆఫ్ ఎక్స్‌ట్రాక్షన్, ఎక్స్‌ప్లాయిటేషన్, ఆపర్చునిటీ' అనే కథనంలో పేర్కొంది.భూమిపై ప్రతి 15 సెకన్లకు ఒకసారి మహిళల శరీరంలో నుంచి అండాలను బయటికి తీస్తున్నట్లు బ్లూమ్‌బర్గ్ తన కథనంలో తెలిపింది.చాలా వరకు ఐవీఎఫ్(కృత్రిమ గర్భధారణ) చికిత్సలలో మహిళలు సొంతంగా తమ అండాలనే వాడుకుంటారు. కానీ, 6 శాతం కేసులలో మాత్రం ఇతరులు దానం చేసిన అండాలను వాడుతున్నట్టు అందులో పేర్కొంది.ప్రపంచవ్యాప్తంగా 2019లో 1,20,000లకు పైగా పిండాలను, దానంగా తీసుకున్న అండాల నుంచి సృష్టించారని, 2011తో పోలిస్తే ఈ సంఖ్య రెండింతలైనట్లు ఇంటర్నేషనల్ కమిటీ ఫర్ మానిటరింగ్ అసిస్టెడ్ రీప్రొడెక్టివ్ టెక్నాలజీస్ పేర్కొందని బ్లూమ్‌బర్గ్ తెలిపింది.అయితే, వాస్తవ సంఖ్య దీని కంటే ఎక్కువగా ఉండొచ్చని అంచనా వేసింది.ఎందుకంటే, చాలా దేశాల్లో దీనిపై సమగ్ర పర్యవేక్షణ లేదు. అంతేకాక, ఇందులో భారత్‌కు చెందిన గణాంకాలు లేవు.భారత్ సిరమ్స్ అండ్ వ్యాక్సీన్స్ లిమిటెడ్ విడుదల చేసిన డేటా ప్రకారం, భారత్‌లో ఒక్క 2023లోనే దానం ద్వారా తీసుకున్న అండాలను ఉపయోగించి 95 వేల సార్లు ఐవీఎఫ్ జరిగినట్లు అంచనా.పిల్లల్ని పొందేందుకు కాస్త వయసున్న మహిళలతో పోలిస్తే యుక్త వయసులో ఉన్న మహిళల నుంచి సేకరించిన అండాలకే డిమాండ్ వస్తున్నట్లు బ్లూమ్‌బర్గ్ తన కథనంలో నివేదించింది.ఈ ఎగ్ ట్రేడ్, పరిమిత నియంత్రణ పద్ధతుల్లో ఓపెన్ మార్కెట్లు, గ్రే మార్కెట్లు, బ్లాక్ మార్కెట్లలో సాగుతోంది.అయితే, అండదానం, సరోగసీ ప్రక్రియలు చట్టబద్ధంగా జరిగేందుకు భారత్ ప్రత్యేక చట్టాలను తీసుకొచ్చింది. ఈ చట్టాలకు లోబడే అండదానం, సరోగసీలు జరగాలి.అండాన్ని ఎవరు దానం చేయొచ్చు? ఎగ్ డొనేషన్‌కు భారత్‌లో ఉన్న నియమ నిబంధనలు ఏంటి? అన్న విషయాలను ఈ కథనంలో తెలుసుకుందాం.24 ఏళ్ల వయసులో చనిపోయిన తన కొడుకు కలలు నెరవేర్చేందుకు ఈ తల్లి ఏం చేస్తున్నారంటే..18 డిసెంబర్ 2024 శరీర వాసనతో మనుషులను గుర్తుపట్టొచ్చా? 15 డిసెంబర్ 2024 'మహిళల ఆరోగ్య సమస్యలపై తప్పుడు సమాచారం ఇస్తూ డబ్బు చేసుకుంటున్న ఇన్‌ఫ్లుయెన్సర్‌లు'ఎగ్ లేదా ఓసైట్ డొనేషన్‌కు, అసిస్టెడ్ రీప్రొడెక్టివ్ టెక్నాలజీ క్లినిక్స్‌ను, బ్యాంకులను పర్యవేక్షించేందుకు, నియంత్రించేందుకు, రీప్రొడక్టివ్ హెల్త్ సమస్యలు పరిష్కరించే ఈ సేవలు తప్పుదోవ పట్టకుండా సురక్షితంగా సాగేలా చూసేందుకు అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ( రెగ్యులేషన్, ఏఆర్‌టీ) యాక్ట్ 2021ను భారత్ అమల్లోకి తీసుకొచ్చింది.'అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ' అనే మాటను అనేక విధాల అర్థంలో నిర్వచించే అవకాశం ఉంది. అయితే, వీర్యం లేదా అండాలను మనిషి శరీరం నుంచి బయటకు తీసుకువచ్చి, దానిని అభివృద్ధి పరచడం ద్వారా రూపొందిన గమీట్ లేదా ఎంబ్రియోను మహిళ ప్రత్యుత్పత్తి వ్యవస్థలోకి ప్రవేశపెట్టే అన్ని రకాల విధానాలను అసిస్టెడ్ రీప్రొడెక్టివ్ టెక్నాలజీగా వ్యవహరిస్తుంటారు.ఈ యాక్ట్‌లోనే వీర్యం, అండాన్ని దానం చేయాలనుకునే వారికి ఎంత వయసుండాలి? ఆరోగ్యపరంగా వారికెలాంటి భద్రత కల్పించాలి? ఈ ప్రక్రియలో సైడ్ ఎఫెక్ట్స్ ఏంటి? క్లినిక్స్ పాటించాల్సిన నియమాలు ఏంటి? అన్న విషయాలను వివరించింది.

## మనిషి మంచం మీద పడుకోవడం ఎప్పటి నుంచి మొదలైంది, అది ఎన్ని రూపాలు మారింది?

### రాళ్లతో చేసిన మంచాల మీద నిద్రించిన పూర్వీకులు



రోమ్‌లో కొత్తగా పెళ్లైన వారి బెడ్ల నుంచి 19వ శతాబ్ధంలో కార్మికులు నిద్రించే బెంచ్‌ల వరకు- మనిషి రాత్రి పూట హాయిగా కునుకు తీసే మంచం ఎలా రూపాలు మార్చుకుంటూ వచ్చింది.స్కాట్లండ్‌లో ఆర్నే ఐలండ్ పశ్చిమ తీరంలో బలమైన గాలులు వీస్తున్నాయి. ఇక్కడో పురాతన గ్రామం ఉంది. దాని పేరు స్కారాబ్రే. పచ్చిక పరిచినట్లు ఉన్న గడ్డి మైదానాలు, పెద్ద పెద్ద రాళ్లు ఒకదాని మీద ఒకటి పేర్చి నిర్మించిన ఒకే గది ఉండే ఇళ్లు, వాటి చుట్టూ మందంగా ఉండే గోడలు ఇళ్ల మీద పచ్చిక, రాళ్లతో నిర్మించిన వీధులు.నాలుగున్నర వేల ఏళ్ల క్రితం నిర్మించిన ఈ గ్రామం గాలికొదిలేసినట్లుగా కనిపిస్తుంది. అయితే ప్రతీ ఇంటి లోపల రెండు వస్తువులు మాత్రం ఇంకా కళ్లకు తాజాగా కనిపిస్తున్నాయి. అవి మంచాలు.దక్షిణ స్కాట్లండ్‌లో ఉన్న స్కారాబ్రే గ్రామంలోని ఇళ్లలో దాదాపు ఒకే అమరిక కనిపిస్తుంది. దాదాపు 430 చదరపు అడుగుల్లో ఉండే మధ్య గదిలో పురాతన సామగ్రి ఉంది.వస్తువుల్ని దాచుకునే అరలకు తోడు చిన్న చిన్న అరలు ఉన్న డ్రెస్సింగ్ టేబుళ్లు, మనిషి ఎత్తులో దీర్ఘ చతురస్రాకారపు బీరువాలు ఉన్నాయి.చెట్లు తక్కువగా ఉండే ఈ ద్వీపకల్పంలో లభించిన మిగిలిన కళాఖండాల మాదిరే ఈ పురాతన మంచాలను గట్టి రాయి, ఘనీభవించిన కాంక్రీటుతో తయారు చేశారు.

### మంచానికి రెండువైపులా పెద్ద తలగడలు ఉన్నాయి.

వాటిని చూడగానే ఇవి మంచాలు, ఇవి దిండ్లు అని సులభంగా గుర్తించగలిగే ఆకారంలో ఉన్నాయి. కొన్ని ఇళ్లలో మంచాల పక్కనే పురాతన శిలాశాసనాలు కూడా ఉన్నాయి. మంచాల కింద కొన్ని అస్తిపంజరాలు ఉన్నాయి. బహుశా అవి ఇటీవలి కాలానివే అయ్యుండచ్చు.మనుషులు వేల సంవత్సరాల నుంచి మంచాలు తయారు చేసుకుని వాటిపైనే నిద్రిస్తున్నారు.మంచాలు ఎలా ప్రారంభం అయ్యాయనే దాని గురించి యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాంటాబార్బరాలో ఆంత్రోపాలజిస్టు బ్రయన్ ఫగన్, ఆర్కియాలజిస్టు నదియా దుర్రాని "వాట్ వి డిడ్ ఇన్ బెడ్: ఎ హారిజాంటల్ హిస్టరీ" అనే పుస్తకంలో రాశారు.భూమి మీద మానవుల ప్రయాణం ప్రారంభమైన తర్వాత వారు నిద్రపోయే ప్రదేశాలు చాలా వరకూ మృదువైన తెగులు అంటని ఆకుల మీద మెత్తగా ఉండే ఆకులను వేసి ఉండేవని భావించారు.తర్వాత కొంతకాలానికి బెడ్‌ఫ్రేమ్‌లు కనిపించడం మొదలైంది. స్కారాబ్రేలో కనుక్కున్న ఇసుకరాతితో చేసిన మంచాలు అన్నింటికంటే పురాతనమైనవి.ఇవి ఇంగ్లండ్‌లోని స్టోన్‌హెంజ్ ప్రాంతం వద్ద ఉన్న డురింగ్‌టన్ వాల్స్ కాలం నాటివని భావిస్తున్నారు. తర్వాత కొంతకాలం క్రితం కనుమరుగైపోయిన చెక్క పెట్టె బెడ్లు కూడా ఈ వరుసలో ఉన్నాయి.5వేల ఏళ్ల క్రితం నుంచే బెట్లు అనే కాన్సెప్ట్ ఆచరణలోకి వచ్చింది. మనిషి రాయడం నేర్చుకున్న తర్వాతే మంచాల మీద పడుకోవడం మొదలైంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ నాగరికతల్లో ఒకే సమయంలో మంచాలు ఉన్నాయి.మాల్టాలోని ఓర్క్నీ నుంచి 1700 మైళ్ల దూరంలో బయటపడిన శ్మశానాలలో మంచాలకు సంబంధించిన ఆధారాలు వెలుగు చూశాయి. ఒక స్త్రీ తన తలకింద ఒక చెయ్యి పెట్టుకుని, ఎత్తుగా ఉన్న ఫ్లాట్‌ఫామ్ మీద నిద్రిస్తున్న మట్టి బొమ్మ కూడా ఇందులో ఉంది.అంటే ఆ కాలంలో మంచాలు కేవలం విశ్రాంతి తీసుకోవడానికి మాత్రమే కాదు. మరణానంతర జీవితంలో కూడా మనుషులకు వాటి అవసరం ఉందని ఆ కాలంలో నివశించిన వారు భావించినట్లు దుర్రానీ, ఫగన్ రాశారు.వేల సంవత్సరాలుగా మంచం రకరకాలుగా రూపు మార్చుకుంటూ వచ్చింది. ప్రజల ఆలోచనలు, అవసరాలు, సంప్రదాయాలకు అనుగుణంగా ఈ మార్పులు జరిగాయి. పాశ్చాత్య ప్రపంచంలో పడగ్గదుల్లో మంచం చరిత్ర ఎలా మారుతూ వచ్చిందో సంక్షిప్తంగా చూద్దాం.1922లో హొవార్డ్ కార్టర్ ఈజిప్టు రాజు టుటంకమన్ సమాధిని పగలగొట్టి లోపలకు వెళ్లి చూసినప్పుడు ఆయన పక్కన మెరుస్తున్న అనేక బంగారు వస్తువులు కనిపించాయి. అందులో ఆరు మంచాలు ఉన్నాయి. దొంగతనం చేసి దోచుకొచ్చిన వస్తువుల్ని చెల్లాచెదరుగా విసిరేసినట్లుగా ఆ వస్తువులు పడి ఉన్నాయి.అందులో గోమాతగా భావించే మెహత్-వెరెట్ బొమ్మను అలంకరించిన మంచం, తాడుతో అల్లినట్లుగా కనిపించే మరో మంచం, రాజు క్యాంపుకు వెళ్లినప్పుడు పడుకోవానికి వీలుగా ఉన్న మడత మంచం ఉన్నాయి. అందులో ఉన్న వివిధ రకాల మంచాలలో అవే మొదటివి కావచ్చు.ఈజిప్టులో అనేక మంది సంపన్నుల కోసం తయారు చేసే మంచాల మాదిరిగానే టుటంకమన్ వద్ద కూడా చెక్క ఫ్రేముని కొసలతో అల్లిన మంచం ఉంది. అలాగే అప్పటి ప్రజలు కోరుకున్న సైజులోనే వీటిని తయారు చేశారు.టుటుంకమన్ యువకుడిగా ఉన్నప్పుడు దిండు గలీబు మీద కాకుండా అతని తలను తలగడ మీద పెట్టుకుని పడుకునేవారు. వేడి వాతావరణంలో ఇలాగే పడుకోవడం వల్ల శరీరంలోకి గాలి దారాళంగా వెళ్లేది. అలాగే కేశాలంకరణకు కూడా ఇబ్బంది ఉండేది కాదు.పురాతన ఈజిప్షియన్లలో టుటుంకమన్ నాయనమ్మ సహా అనేకమంది కొన్ని సార్లు రింగులు తిరిగిన, గుబురుగా ఉండేలా, జడలు వేసుకుని జుట్టుని అలంకరించుకునేవారు. పురాతన రోమ్‌లో అనేక కమ్యూనిటీలు ఉండేవి. ప్రజలు తమ సామాజిక హోదాకు తగ్గట్టుగా మంచాలు చేయించుకుని నిద్రించేవారు. కొంతమంది బానిసలు ఎండిపోయిన ఆకులు, జంతు చర్మాల మీద లేదా నేల మీద నిద్రించేవారు. మిగతావారు కొంత సౌకర్యంగా ఉండే వాటిపై పడుకునేవారు.రోమన్ సామ్రాజ్యపు పురాతన నగరం పాంపేయి శివార్లలోని సివిటా గులియానాలో పురావస్తు శాఖ



2021లో తవ్వకాలు జరిపింది. ఇందులో భాగంగా ఓ పురాతన విల్లాలో ఘనీభవించిన స్థితిలో ఉన్న ఓ బెడ్‌రూమ్ బయటపడింది. ఇది 2వేల ఏళ్ల నాటిది.ఇందులో కొన్ని డబ్బాలు, చెక్క పెట్టెలు, ఇతర వస్తువులు, మూడు బెడ్లు చెల్లా చెదరుగా పడి ఉన్నాయి. ఈ మంచాలు చెక్కతో తయారు చేసిన వాటికి సన్నటి తాడు(నులక) అల్లి ఉంది. వాటి మీద పరుపులు లేవు. పొడవాటి దుప్పట్లు ఉన్నాయి. 17వ శతాబ్ధం నాటికి యూరోపియన్లకు విస్తృత స్థాయిలో బెడ్లను ఎంచుకునే అకాశం దక్కింది. అందులో చెక్క పెట్టెలతో చేసిన బెడ్లు, తాడుతో అల్లిన బెడ్లు, అలాగే నాలుగు వైపులా పెద్ద స్థంబాల మీద ఏర్పాటు చేసిన చెక్క బెడ్లు అందుబాటులోకి వచ్చాయి.వీటిలో తాడుతో అల్లిన మంచం కారణంగానే స్లీప్ టైట్ అనే భావన వచ్చింది. అలాగే నాలుగు స్థంభాల మీద చెక్కతో రూపొందించిన గ్రేట్ బెడ్ ఆఫ్ వేర్ మీద 52 మంది పడుకునేవారు.మంచాల రూపు ఎలా మారినా..మోడ్రన్ బెడ్డింగ్‌లో వచ్చిన కీలకమైన మార్పు మందంగా ఉండే పెద్ద పరుపు.చిన్న గోతాల మాదిరిగా కనిపించే ఈ గలీబులు కొన్ని సందర్భాల్లో చాలా పెద్దవిగా మారేవి. అవి కూడా చాలా గట్టిగా, బిగుతుగా అల్లిన దుస్తుల్లో ఉండేవి.వీటిని అప్పట్లో 'టికింగ్' అని పిలిచేవారు. అందులో జంతువుల ఈకల నుంచి మెత్తటి గడ్డితో సహా రకరకాల మెటీరియల్‌ను నింపేవారు. దాని మీద పడుకున్నప్పుడు హాయిగా నిద్రపట్టేలా మెత్తగా ఉండేలా వాటిని తయారు చేసేవారు.ఎట్ డేస్ క్లోజ్: ఏ హిస్టరీ ఆఫ్ నైట్ టైమ్ అనే పుస్తకంలో ఒక ప్రయాణికుడు 1646లో స్విట్జర్లాండ్ గుండా వెళ్లేటప్పుడు ఓ రోజు తాను పడుకున్న పరుపు గురించి రాశారు.ఆ పరుపు లోపల ఎండు ఆకులు ఉన్నాయని, వాటిపై పడుకోగానే అవి ముక్కలవుతున్న శబ్ధం వచ్చేదని అందులో కొన్ని ముళ్లలాంటివి గుచ్చుకున్నాయని రాశారు.మందంగా ఉండే పరుపుల వాడకం పెరిగిన తర్వాత వాటిలో నల్లులు, పేలు చేరడం మొదలైంది. అప్పటి నుంచే మంచం మీద ఒకరి కంటే ఎక్కువ మంది పడుకోవడం కూడా మొదలైంది.గుర్తు తెలియని వ్యక్తులను కూడా మంచం మీదనే పడుకోబెట్టుకునే వారు. దీని వల్ల అంటు వ్యాధుల సంక్రమణం కూడా జరిగేది. 19వ శతాబ్ధంలో ఇంగ్లండ్‌లో సాంఘిక అసమానతలు రికార్డు స్థాయిలో పెరిగాయి. కొత్తగా అవతరించిన పారిశ్రామిక ఆర్థిక యుగంలో కార్మికులు రోజువారీ ఆహారం సంపాదించుకోవడానికే చాలా కష్టాలు పడాల్సి వచ్చేది.దీనికి తోడు వేగంగా పెరుగుతున్న జనాభా పట్టణాలు, నగరాల్లో ఇళ్ల కొరతను తీవ్రం చేసింది. లండన్‌లో కొన్ని స్వచ్ఛంధ సంస్థలు అసంబద్ధమైన పరిష్కారాలతో ముందుకొచ్చాయి. అందులో ఒకటి 'నాలుగు పెన్నీల శవపేటిక'.శవపేటికలను పోలి ఉండే బాక్సులను వరుసల్లో అమర్చేవారు. ఇందులో ఒక రాత్రి పడుకోవాలంటే నాలుగు పెన్నీలు చెల్లించాలి.మరొకటి రోప్ బెడ్. దీనికి రెండు పెన్నీలు చెల్లించాలి. రోప్ బెడ్‌లో పొడవాటి బెంచ్ మీద అనేక మంది కూర్చుని వీపు, తలను రెండు పొడవాటి తాళ్ల మీద ఆన్చి పడుకుని నిద్రపోయేవారు.తెల్లారగానే ఈ తాడును రెండో చివర కోసేసేవారు. దీంతో నిద్ర పోతున్న వారు కిందపడి మేల్కొనే వారు. నిద్ర సరిపోని వాళ్లు, మగత నిద్రలో ఉన్న వారు రోడ్ల పక్కన అరుగుల మీద పడుకునేవారు.ఆర్థిక వ్యవస్థలో రెండో చివరన ఉన్న వారు సౌకర్యవంతంగా నిద్రపోయేవారు. 1990లో ఓ జర్మన్ పరిశోధకుడు తొలిసారిగా స్ప్రింగ్ కాయిల్ పరుపు మీద పేటెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.అప్పటి నుంచి నిద్ర పోయేందుకు సౌకర్యం కొత్త పుంతలు తొక్కింది. గతంతో పోలిస్తే ప్రస్తుతం మంచాలు, పరుపుల విషయంలో అనేక ప్రత్యామ్నాయాలు ఉన్నాయి.ఫోమ్ బెడ్స్, వాటర్ బెడ్స్, హీటెడ్ బెడ్స్, ఫ్యూటన్స్, బంక్ బెడ్స్, ఒట్టోమాన్ బెడ్స్, కనొపి బెడ్స్...ఇలా ఈ జాబితా చాలా పెద్దది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710